ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74003

ఉదయం ★ ★

Regd: A-394

ఆంధ్రభూమి

ఎడిటర్: కె. ఆర్. నందగోపాల్

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు 2-25

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాసిఫైడ్	99 అం॥ వరకు	
కంటాక్టు	కాలం అం, 15	4-00
	(100 అం, 12 నెలలు	3-00
కంపెనీలు, టెండరు, కోర్టు నోటీసులు		6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు		4-00

సంపుటి: 1 సంచిక: 330 :: సికిందరాబాద్, 5-9-1961 మంగళవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

'పంజాబీసుబాసమస్యపై మధ్యవర్తిత్వం అభిలషించే ప్రసక్తిలేదు'

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో శ్రీ మొరార్జీదేశాయ్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

పంజాబీ సుబా సమస్యపై మధ్యవర్తిత్వ అనే ప్రసక్తిలేదనీ, యీ విషయంలో ప్రభుత్వ వైఖరిని పార్లమెంట్ ఉభయ సభలలోను ప్రధాని నెహ్రూ యిదివరకే స్పష్టపరచారనీ, ఆ విధానంలో మార్పు ఉండబోదనీ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ స్పష్టపరచినట్లు తెలిసింది.

నేడు జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి శ్రీ మొరార్జీదేశాయ్ అధ్యక్షత వహించారు.

భారతదేశముకు సంబంధించిన అంతరంగిక వ్యవహారంగురించి ఐక్యరాజ్యసమితికి ఫిర్యాదు చేయాలనే సూచనలు కేవలం అర్థరహితమైనవిగా వారు త్రోసివేశారు.

ఈవేళ జరిగిన పార్టీ సమావేశంలో రామన్న ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థుల నియామకము తూర్పు ఆఫ్రికానుంచి వ్యదేశానికి తిరిగివచ్చే భారతీయులను యిబ్బందిగా పెట్టుటకు ద్రవ్యం తెచ్చుకోనియటం గురించి చర్చ జరిగింది మామూలు నిబంధనలకు భిన్నంలేకుండా దేశాంతరులు చెల్లించిన బిల్లు ఆదాయపన్ను చెల్లించటయితే తూర్పు ఆఫ్రికాలోని భారతీయులను తమ సంపదతో ఇండియాకు రానీయటానికి యెలాంటి ఆటంకము ఉండదని శ్రీ దేశాయ్ వివరించారు.

ప్రస్తుతం ఉన్న పార్లమెంటు సభ్యులలో మూడవ వంతు మంది తాము తప్పకుండా కొత్తవారికి అవకాశం యివ్వాలనే విషయాన్ని శ్రీ రఘురామసింగ్ ప్రస్తావనకు తెచ్చారు ఈ విషయాలన్నింటిపైనా సెప్టెంబర్ 11వేదిన కాంగ్రెసు అధ్యక్షుడు పార్టీ సమావేశంలో ప్రస్తావిస్తారనీ, అనాడు వారి సమక్షంలోనే యీ సమస్యలు చర్చించుకోవచ్చునని శ్రీ దేశాయ్ నూచించారు.

ప్రియోపదేశాలు విరమించండి

నిరశనవ్రతులకు అమృతసర్ పౌరుల విజ్ఞప్తి

అమృతసర్, సెప్టెంబర్ 4

ప్రియోపదేశాలు విరమించాలని మాస్టర్ తారాసింగ్, యోగిరాజ్ నూగ్యదేవ్‌లకు విజ్ఞప్తి చేస్తూ నేడిక్కడ జరిగిన పౌరసభలో ఒకతీర్మానం గావించారు ఈ సమావేశాన్ని నగర పాలక సంఘ అధ్యక్షులు పంగాయాంసింగ్ ఏర్పాటు చేశారు

మాస్టర్ తారాసింగ్ జీవితం పిక్కులకోగాక, పంజాబీ కేముఖ్యమనీ పరస్పర సంప్రదింపుల ద్వారా సుహృద్భావకంగా పంజాబీ సుబా సమస్య పరిష్కారానికి మాస్టర్ తారాసింగ్ పూనుకోవాలని యీ వెంటనే వారు తమ ప్రియోపదేశాలను విరమించాలని కోరుతూ సభలో తీర్మానించారు ఈ తీర్మానమును తారాసింగ్‌వదకు తీసుకు వెళ్ళి, జనాభిప్రాయాన్ని ఆయనకు తెల్పుటకు శ్రీ పరయాంసింగ్‌కు అధికారం యిచ్చారు.

తారాసింగ్ పరిస్థితి

మరింత ఆందోళన కరమని వైద్యుల ప్రకటన

అమృతసర్, సెప్టెంబర్ 4

మాస్టర్ తారాసింగ్ పరిస్థితి నేడు (21 వ రోజు) మరింత ఆందోళనకరంగా వున్నదని వైద్యులు ప్రకటించారు ఆయన సాధారణ ఆరోగ్యం మరికొంత దిగజారిందని, గత రాత్రి 2 గంటలు మాత్రమే నిద్రపోయారని డాక్టర్లు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

నగరంలో నేడు

ఉస్మానియా వట భద్రుల సంఘ ఆధ్వర్యాన బి. ఎ ఎస్ తదితర పరీక్షలకు హాజరయే అభ్యర్థుల సభలో లా కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ జి. వి. సుబ్బారావు పదినంవత్సరాలలో భారత రాజ్యాంగం ఎలా పనిచేసింది' అనే అంశంపై ఇవాళ ఎగ్జిబిషన్ మైదానంలోని కార్యాలయం వద్ద ప్రసంగిస్తారు.

ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మంత్రుల ప్రకటనలు

చంద్రవౌళి పి. వి. జి. రాజులపై చర్యవిషయం పరిశీలించ వలసి ఉంటుందని ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాదు, సెప్టెంబరు 4

ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కొందరు మంత్రులు చేస్తున్న ప్రకటనలపై ఎలాంటి చర్య తీసుకోవాలి అనే విషయం తను పరిశీలించవలసి ఉంటుందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేడు విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

ఆరోగ్యమంత్రి శ్రీ పి వి జి రాజు సహకారమంత్రి శ్రీ చంద్రవౌళి ఎలిముల్ని వి వ అభిప్రాయాలపై ముఖ్యమంత్రి వ్యాఖ్యానిస్తూ పై విధంగా అన్నారు.

వెనుక బడిన తరగతులవారికి, షెడ్యూల్డులవారికి షెడ్యూలు జాతుల రిజర్వేషన్ విషయంలో గత శుక్రవారంనాడు జరిగిన ఒక సభలో ముఖ్యమంత్రి ఆరోగ్యమంత్రి విభిన్నాభిప్రాయాలు వెలిబుచ్చారు రిజర్వేషను విషయంలో శ్రీ పి వి జి రాజు వ్యతిరేకించకపోయినా కళాశాలలలో ప్రవేశాన్ని కుల ప్రాతిపదికపై వ్యతిరేకించటం అవసరమన్నారు ముఖ్యమంత్రి

రిజర్వేషన్లు నివేదిక అందేంతవరకు ఆంధ్ర జేనేత సహకార సంఘం వ్యవహారాలపై ఎ చారణను ప్రభుత్వం నిలిపివుంచి ఉండవలసిందని సహకారమంత్రి శ్రీ చంద్రవౌళి ఒక విలేకరుల గోష్ఠిలో అన్నారు హైదరాబాద్ జేనేత కేంద్ర సహకార సంఘం వ్యవహారాలలోకూడా ఇలాంటి విచారణే జరిపించి ఉండవలసిందని కూడా శ్రీ చంద్రవౌళి అన్నారు

మంత్రుల యీ ప్రకటనలపట్ల తాను చాలా తీవ్రవైఖరి తీసుకొంటున్నట్టు శ్రీ సంజీవయ్య చెప్పారు

పటపగలు సేషన్ పైదాడి

రు. 7 వేల చౌర్యం

కలకత్తా సెప్టెంబరు 4

ఇక్కడకు 8 మైళ్ల దూరంలో వున్న అగార్పారా సేషన్‌పై దుండగులు రివాల్వర్ తాలుకు సాగిస్తూ దాడిచేసి రు 69-9 54 పైకలతో పారిపోయారు

కొతంరోజు టికెట్ల అమ్మకాల బాపతు డబ్బును కలకత్తావెళ్ళే లోకల్ ట్రెయినులోని బ్రేకేజ్ వ్యాన్‌లో వుండే సేఫ్‌టీబాక్సులో వేయడానికి వెళ్ళిన ఆఫీసర్లు సేషన్‌మాస్టర్ మీదకు రివాల్వరు పేలుస్తూ రీతులతో దుండగులు దాడిచేసి ఆ డబ్బు తీసుకొని పారిపోయారు. ఈ సంఘటనలో క్షతగాత్రులైన సేషన్ సిబ్బందికి పీలాలోని రైల్వేవైద్యాలయంలో చికిత్స జరిగింది.

మూడవవంతుమంది పదవీ విరమణవిషయమై శ్రీ సంజీవరెడ్డి సమక్షంలో 8వ తేదీ చర్చ

సిక్కుజాతికి జీవన్మరణ సమస్య

మాస్టర్ తారాసింగ్ ప్రకటన

అమృతసర్, సెప్టెంబర్ 4

పంజాబీసుబా సమస్యపై సిక్కుజాతికిజీవన్మరణసమస్యఅని మాస్టర్ తారాసింగ్ నేడు ఎత్తిచూపిలేఖరులతో అన్నారు.

"ప్రతిపక్షం ప్రాకులాడుతూ ప్రభుత్వం యీ మా సమస్యపై కోర్కెను కాదంటున్నది" అన్నారు.

ఈ సమస్యాపరిష్కారంలో ప్రభుత్వానికి మరోఅవకాశం యిచ్చేందుకే తాము మధ్యవర్తిత్వ ప్రతిపాదన చేశామన్నారు

మధ్యవర్తిత్వ ప్రతిపాదనకు ప్రభుత్వం వర్గాలలో అనుకూల వాతావరణం కన్పించటంలేదని ఒకవిలేకరి సూచించగా, యీ బిరుసుతనవు వైఖరిని ప్రభుత్వం విడనాడవలసి వుంటుందన్నారు. సిక్కుజాతిలో నిరాశ, నిస్పృహ లేర్పడనీయబోమంటూ పంజాబీసుబా సమస్య సిక్కుల జీవన్మరణసమస్యఅన్నారు.

సాంఘిక సేవ పేర మతంమార్పుకు మిషనరీల లాలస

లోక్‌సభలో ప్రశ్నలవర్షం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

సాంఘిక సేవపేర క్రైస్తవ మిషనరీలు, మతాంతరీకరణకుగిరిజనులను బలవంతపరుస్తున్నారనీ, ఆశలు చూపి లాలనచేస్తున్నారనీ లోక్‌సభలో నేడు పలువురుసభ్యులు అరోపించారు.

ఈ నిర్బంధ మతాంతరీకరణను నివారించడం కేవలం ప్రభుత్వ బాధ్యతగాదనీ సాంఘిక సేవాసంస్థలు గూడా యీ విషయంలో చురుకుగా, అప్రమత్తంగా వుండవలసి వున్నదనీ దేశ వ్యవహారాలమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి ఒకప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

మధ్యప్రదేశ్‌లో ముఖ్యంగా బస్తీమర్ డివిజన్‌లో జరుగుతున్న మతాంతరీకరణ లాలనలగూర్చి సరిసింగ్‌ఘర్ మాజీపాలకుడు ముఖ్యమంత్రికి వ్రాశారనీ, యీ పరిస్థితి వేయికండ్లతో అ రాష్ట్రప్రభుత్వం కనిపెడుతూన్నదనీ మంత్రి శ్రీ దాతార్ మరోప్రశ్నకు జవాబు చెప్పారు. మతాంతరీకరణకు మిషనరీలు కల్పిస్తున్న ఆశలు నిర్బంధ మతాంతరీకరణ అవునో కాదో పరిశీలించవలసి వుంటుందంటూ యేమైనా యీ విషయంలో సాంఘిక సేవకులుగూడా చాలా అప్రమత్తులై వుండటం అవసరమని శ్రీ దాతార్ నూచించారు.

క్రైస్తవమిషనరీల కార్యకలాపాలు గురించి నేగికమిషన్‌వారు సమర్పించిన నివేదికను మధ్యప్రదేశ్ ప్రభుత్వం అమోదించలేదనీ, అందువల్ల తదనుగుణమైన చర్యలు ఆ రాష్ట్రములో గైకొనలేదనీ మంత్రి దాతార్ వివరించారు.

క్రైస్తవమిషనరీలు సాంఘిక సేవా కార్యకలాపాలను నివారించటం ప్రభుత్వఅభిమతంకాదంటూ యయితే అది నిర్బంధ మతాంతరీకరణగా మారకుండా చూడటంఅవసరమేననీ శ్రీ శాస్త్రిఅన్నారు అనువత్రి ప్రారంభించటం ఒక లాలనగానే భావచ్చు పని రిమార్కు వేస్తూ సభానధ్యక్షుడు ఈ విషయం కట్టిపెట్టి మరో ప్రశ్న నెత్తుకున్నారు.

ప్రజాప్రాతినిధ్య చట్టం సవరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

వ్యవస్థ ఎన్నికలతో లోక్‌సభ నేడు పెల్కు కమిటి శిఫారసులవేసినట్టుగా ప్రజా ప్రాతినిధ్యచట్టం సవరణ బిల్లును అమోదించింది.

ప్రతిపక్షాలవారు నాలుగు సవరణలపై ఓటింగ్ జరగాలని పట్టుపట్టారు కాని వారి సవరణలన్నీ వీగిపోయాయి.

మత సంస్థలను, దేవాలయాలను ఎన్నికల ప్రచారానికి వినియోగించరాదనే సవరణను 158-81 ఓట్లతో నిరాకరించారు సొంతపేర పలువురి పేరు ఓటు అభ్యర్థించటం చట్టరీత్యా శిక్షార్హమేనని న్యాయశాఖ మంత్రి వివరించటంతో యీ సవరణను సభ తోసివేసింది భావపేరుతో అభ్యర్థిత్వాన్ని బలపరచుకోనే వారిని ఉత్తరోత్తరా ఎన్నికలలో పాల్గొనకుండా చేసే నిబంధన కోసంగూడా అన్నిపక్షాలవారు ప్రయత్నించారు. కాని యీ సవరణ గూడా అత్యధిక ఓట తేడాతో వీగిపోయింది.

మహారాజుల భరణాలకు ఉద్వాసన

కటక్, సెప్టెంబర్ 4

మాజీమహారాజులకు ఒరిస్సా ప్రభుత్వం యింతకాలంవెల్లిస్తూ వచ్చిన భరణాలను అక్టోబర్ 1వ తేదీనుంచి నిలిపివేయడానికి ఒరిస్సాప్రభుత్వం నేడు నిశ్చయించింది. దీనివల్ల రాష్ట్రప్రభుత్వానికి రు. 310 వేలు ఆదాయం లభిస్తుందని హోంమంత్రి నీలమణిరాత్రి విధానసభలో తెల్పారు.

ఒరిస్సా ఎన్నికలలో మిలిటరీ జీపులు

లోక్‌సభలో మంత్రి రఘురామయ్య ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

ఒరిస్సా మధ్యంతర ఎన్నికలలో సైనిక శాఖకు చెందిన జీపులు కాంగ్రెసు పార్టీకి ఉపయోగపడ్డాయనే మాట సత్యతర మని లోక్‌సభలో రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కొత రఘురామయ్య నేడు లోక్‌సభలో ప్రకటించారు ప్రయివేటు కంపెనీల నుంచి నేరుగా రక్షణ శాఖవారు జీపులు ఖరీదు చేయలేదనీ డైరెక్టర్ జనరల్ (డిస్పోజల్స్) ద్వారానే ఖరీదు చేస్తున్నామనీ వారు వివరించారు.

వరంగల్‌లో చోరీ

రు.5 వేల ఆస్తి అపహరణ

వరంగల్, సెప్టెంబరు 4

కొందరు దుండగులు కృష్ణాజిల్లా ప్రాంతంలోని ఒక ఇంటికి కన్నంవేసి లోనికి ప్రవేశించి నిద్రపోతున్న నివాసితుల నోళ్ళలో గుడ్డలు కుక్కి రు. 5 వేల విలువగల వస్తువులు అపహరించినట్టు తెలుసున్నది.

ఇటీవలనే అజాంజాహి పారిశ్రామిక వాడలో ఒక స్త్రీని చంపి సొమ్ము దోచుకొనిపోవిన సంగతి పాఠకులకు విదితమే

గత నెలలో ఈ విధంగా జరగటం ఇది మూడవదనీ, అన్ని చోరీలలోనూ ఒకే పద్ధతి అవలంబించటం వల్ల ఈ ఘాతుకాలను అజ్ఞాతముఠా ఒకటే జరిపిస్తున్నదనీ అనుమానిస్తున్నారు.

సానిక పోలీసులు విరోధం గాలిస్తున్నారు.

వివిధ జాతుల మధ్య ఐక్యత

కెన్యాకు శ్రీమతి ఇందిరాగాంధీ సలహా

నైరోబి, సెప్టెంబరు 4

విభిన్న జాతుల మధ్య ఐక్యత పెంపొందించుకొని కెన్యా దేశాన్ని ఇంకా బలవత్తర పరచుకోమని సలహా ఇస్తూ భారతదేశ తటస్థ విదాంతాన్ని కెన్యా బలపరుస్తుందని ఆశిస్తున్నానని శ్రీమతి ఇందిరాగాంధీ ఇక్కడ అన్నారు.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

పుటలనుబట్టి పత్రికాధర నిర్ణయించే బిల్లును నిరవధికంగా పొడిగించేందుకు రాజ్యసభ నేడు అమోదించింది.

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల స్థాపన

దేశంలోని అన్నిప్రాంతాల వర్తకులకూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఆహ్వానం

హైదరాబాదు, సెప్టెంబరు 4

భారతదేశంలోని ఏ ప్రాంతానికి చెందిన వర్తకులైనా సరే ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు స్థాపించవచ్చుననీ అలా చేయమని వారిని ఆహ్వానిస్తున్నానని రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య పత్రికా ప్రతినిధుల సమావేశంలో అన్నారు.

పరిశ్రమల స్థాపనలో వర్తకులకు కలిగే ఇబ్బందులను తొలగించే నిమిత్తం కావలసిన చర్యలనుఅన్నింటినీ తీసుకుంటామని ఆయన అన్నారు పెట్టుబడిదారులకు అన్ని సౌకర్యాలను కల్పించి ప్రోత్సాహాన్ని రాష్ట్రప్రభుత్వం ఇస్తుందన్నారు.

ఏ పారిశ్రామికవేత్త అయినాసరే తనను వ్యయంగా కలుసుకోవచ్చుననీ అతనికేవైనా యిబ్బందులుంటే వాటిని తొలగించడానికి తాను కృషి చేస్తానని శ్రీ సంజీవయ్య అన్నారు.

విప్లవ నిరోధకులకు ఉరిశిక్ష

సియోల్, సెప్టెంబర్ 4

దక్షిణ కొరియాలో మే 16 తేదీ జరిగిన సైనిక విప్లవాన్ని నిరోధించిన 30 వ డివిజన్ సేనాని కల్నల్ కాస్ యుంగ్‌లికి సైనిక న్యాయస్థానం ఉరిశిక్ష విధించింది ఇదే వీరానికి మరో కమాండర్‌కు యావజ్జీవ శిక్ష, మరో సేనానికి 15 సంవత్సరాలు జైలుశిక్ష విధించారు.

తీస్తా వంతెన కూలి 40 మంది మరణం

గాంగ్‌టాక్, సెప్టెంబరు 4

తీస్తానదిపైగల ఒక వంతెన కూలి 90 అడుగుల లోతుగల యిరుకు లోయలోపడి కనీసం 40 మందికిపైగా చనిపోయినట్లు తెలుస్తోంది. వీరిలో యిద్దరు భారతీయ సైనిక అధికారులుగూడా వున్నారు.

నిన్న ఈ ప్రమాదం జరిగిన టాంగ్ లోయ సిక్కింకు వాయువ్యదిక్కున 80 కిలోమీటర్ల దూరంలో వున్నది కొందరు భారత సైనికాధికారులతోపాటు కంపాశరణార్థులు యిక్కడ కిలకమైన రోడ్డు నిర్మాణపు పనిలో మునిగి వున్నారు. వైద్యులు, సహాయక సిబ్బంది ప్రమాదం జరిగిన స్థలానికి హుటా హుటి వెళ్ళారు.

కమ్యూనిస్టుల అరెస్టు

పాటియాలా, సెప్టెంబర్ 4

ప్రభుత్వ నిషేధాజ్ఞలు ధిక్కరించి పంజాబీసుబా నినాదాలిచ్చుకుంటూ పటిత్యాల్ వద్ద ప్రదర్శనం జరిపిన అరుగురు కమ్యూనిస్టులను పోలీసులు అరెస్టు చేశారు.

సామ్రాజ్యవాదం

మాస్కో, వాషింగ్టన్‌లకు తటస్థరాజ్యాల ప్రతినిధివర్గం

బెల్‌గ్రేడ్ సమావేశంలో అభిప్రాయ భేదాలు

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 4

అంతర్జాతీయ ఉద్రేకాలను సమయింప చేయడానికి కృషి చేయమని అగ్ర రాజ్యాలకు విజ్ఞప్తి చేయడం సమావేశం తరపున అమెరికా రాజధాని నగరం వాషింగన్‌కూ, రష్యా రాజధాని నగరం మాస్కోకు ప్రతినిధి వర్గాలను పంపించడం అన్న రెండు అంశాలు పైనా ఇక్కడ జరుగుతున్న 25 దేశాల తటస్థదేశాల శిఖరాగ్ర సమావేశంలో నేడు అభిప్రాయ భేదాలు తలెత్తాయి.

బుర్మా వారంవాడు భారతదేశ ప్రధాని శ్రీ నెహ్రూ మాస్కో వెడుతున్నారు కనుక ఈ బాధ్యతను ఆయనకు అప్పగించాలని బర్మా ప్రధానియను అన్నారు.

అగ్రరాజ్యాలకు ప్రత్యేకంగా విజ్ఞప్తిచేయాలన్న భారతదేశ ప్రతిపాదనను అనేక దేశాల ప్రతినిధులు వ్యతిరేకించారు. బర్మా, సింహళం సైప్రస్ దేశాల ప్రతినిధులు ఈ ప్రతిపాదనను బలపర్చారు. నేటి జనాంతిక సమావేశంలో ఈ అభిప్రాయ భేదాలపై చర్చలు జరుగుతాయి.

అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించవలసిన అవసరాన్ని గురించి నచ్చచెప్పడానికి త్వరలోనే తటస్థ రాజ్యాల అధిపతుల రాయబారాన్నొక దానిని వాషింగన్, మాస్కోలకు పంపాలనే ప్రతిపాదనను తటస్థ రాజ్యాల సమావేశంలో చర్చించారు.

ఈ ప్రతిపాదనను అరుదేశాల సమావేశంలో ముందుగా చర్చించారు నెహ్రూకూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. తరువాత మంత్రిమండలి సమావేశంలో దీనిని చర్చించారు.

సగంమంది ప్రతినిధులు యీ అంశంతో ఏకీభవించారు అన్ని దేశాల ప్రతినిధులు మంత్రిమండలి సమావేశానికి హాజరు కాలేదు కాబట్టి మిగిలినవారి అభిప్రాయాలేమిటో ఇంకా తెలియలేదు.

మద్యనిషేధం అమలునిమిత్తం రాష్ట్రానికి ఆర్థిక సహాయం

కేంద్రంనుంచి ఇంకా వర్తమానం అందలేదని శ్రీ సంజీవయ్య వెల్లడి

హైదరాబాదు, సెప్టెంబరు 4

తెలంగాణా ప్రాంతంలో కూడా మద్య నిషేధాన్ని అమలు చేసే నిమిత్తం తాను ఎంత సహాయం అందజేయనున్నదీ కేంద్ర ప్రభుత్వం ఇంతవరకూ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయలేదని ముఖ్య మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య పత్రికా ప్రతినిధులకు తెలియ జేశారు.

ఢిల్లీలో జరిగిన మద్యనిషేధ కార్యకర్తల సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రి చేసిన ప్రసంగం దృష్ట్యా తెలంగాణాలో కూడా మద్య నిషేధాన్ని అమలు చేస్తారా అని ముఖ్యమంత్రిని పత్రికా ప్రతినిధులు ప్రశ్నించారు సమాధానంగా శ్రీ సంజీవయ్య పై విధంగా వారికి తెలియజేశారు

హైదరాబాదు, సెప్టెంబరు 4

హిందీని జాతీయభాషగా ప్రవేశపెట్టిన రోజు సెప్టెంబరు 14 న ఉత్సవాలు జరుపమని ప్రజలకు ఆంధ్రప్రదేశ్ విద్యార్థి సంఘం విజ్ఞప్తి చేసింది.

1964 మార్చి అఖరుకు మద్యపాననిషేధం

కేంద్రమంత్రి శ్రీ దాతార్ సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5

1964 మార్చి అఖరులోగా దేశమంతటా మద్యపాన నిషేధం పూర్తిగా అమలుజరగాలనే లక్ష్యాన్ని పెటుకొని, రాష్ట్రాలు తమ కార్యక్రమాలు రూపొందించుకోదగునని కేంద్రహోంశాఖ మంత్రి శ్రీ దాతార్ నేడు మద్యనిషేధ సంఘ సమావేశంలో సూచించారు.

పంచాంగం
మంగళవారం
5 సెప్టెంబరు, 1961

శ్రీ పవ సంవత్సర శ్రావణ బహుళ ఏకాదశి రాత్రి 10.6 వరకు, పున్నర్వసు రాత్రి 1.44 వరకు, వర్జ్యం వగలు 12.19 మొదలు 2.6 వరకు.

వ్యాపారస్తులకు :- వెండిబంగారాలు తేజి. వ్రతినూలు. తేజి. నూనె దినుసులు పెరుగుదల. పసుపు. మిర్చి తేజి. ధాన్యాలు అపరాలు తేజి.

రైతులకు :— మామూలు పనులకు మంచిది. ఎరువులు తోలుటకు అనుకూలము.

మంచిచెడలు :— పుణ్యకార్యాలకు, బంధుమిత్రులతో సంప్రదింపులకు, స్థిరాస్తి పరిష్కారాలకు. ప్రయాణాలకు. రాజీమాటలకు విద్యాభివృద్ధికి మంచిది. డబ్బులావాదేవీలకు మంచిది కాదు.

అదృష్ట సంఖ్యలు :— 3-5-9

ఆంధ్రభూమి

మంగళవారం 5 సెప్టెంబరు, 1961

ఏకలిపి

జాతీయ ఐక్యత సాధించడానికి దేశానికంతటికీ ఏకలిపిని సూచిస్తూ ఇటీవల జరిగిన ముఖ్య మంత్రుల సమావేశంలో నిర్ణయించడంలో వింత లేదు.

మద్రాసులో ఇటీవల జరిగిన సంఘ సంస్కర్తల సమావేశంలో 'కులతత్వాన్ని నిర్మూలించటం'పై చర్చ జరిగింది. న్యాయమూర్తి శ్రీ సదాశివఅయ్యర్ యీ సభకు అధ్యక్షత వహించారు. కులతత్వాన్ని నిర్మూలించడానికి అనేకులు అనేక రకాల సూచనలు చేశారు. ఒకరు నొసటనఒకే రకపు గుర్తు ఉండాలన్నారు. మరొకరు, అస్పృశ్యులు, అస్పృశ్యులు కాని వారు కూడాయావన్మందీ జందేలు వేసుకోవాలనిసూచించారు. ఉరి తీసుకోటానికి పనికి వస్తుంది, కాబట్టి జందెం తప్పకుండా వేసుకోవలసిందేనని ఒక న్యాయవాది సంఘ సంస్కర్త చేసిన సూచన సభలో నవ్వుపుట్టించింది.

దేశానికంతటికి ఒకే లిపి ఉండాలనే భావంనెహ్రూకు కూడా నచ్చింది, త్వరలోనే ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలు చర్చించటానికి ఆయన అంగీకరించారు. అయితే పంజాబులో పంజాబీకి హిందీకి కలిపి ఒకే లిపిని ఏర్పాటు చేయాలనే సూచనను ఉభయ వర్గాలు తిరస్కరించిన విషయాన్ని ప్రధాని నెహ్రూ విస్మరిస్తున్నారు. దేవనాగరి, గురుముఖి అనేరెంటినీ విభజించడం సాధ్యం కాదన్నారు. అవి రెండూ వారి మతానికి సంబంధించినవి. అదే విధంగా దాక్షిణాత్యులకు హిందీ వాసన కాటే దేవనాగరి లిపిపట్ల ప్రేమాదరణలు లేవు.

అన్ని భాషలకు కలిపి, దేవనాగరి లిపినే వాడటానికి అంతా అంగీకరించినా, ఈ లిపిలో వ్రాసిన మాటలకు ఒకేఅర్థం ఉండటం సాధ్యం కాదని మరొక వాదన ఉన్నది. ఒకే లిపితో వ్రాసిన భారతీయ భాషను చదువవచ్చు. అయితే అదంతా అగమ్య గోచరంగా ఉంటుంది. భాషా ప్రాతిపదికపై రాష్ట్ర విభజన జరిగింది. మానవుడికి మానవుడికి మధ్య సరిహద్దు లేర్పడ్డాయి. వ్యక్తిత్వం ప్రకటిలింది. ఈ పరిస్థితులో ఒకే లిపితో ఐకమత్యాన్ని పెంపొందించుకోవాలనటం నిష్ప్రయోజనమవుతుంది.

కొందరు భారతీయ భాషలకు రోమన్ లిపిని సూచిస్తున్నారు. ప్రాంతీయవాదులు దేశానికంతటికీ అన్ని సందర్భాలలోను ఒకే భాషను ఉండాలంటే అంగీకరించారు. అందువల ఈ దేశంలో భాషా సమస్య పరిష్కారమయే సూచన లేదు.

కుల మత, భాషా తత్వాలను ఆధారం చేసుకొని ఎన్నికల సమయంలో ప్రజలకు చేసే విజ్ఞప్తులను నిషేధించడానికి లోక్‌సభలో ఒక బిలు ప్రవేశపెట్టాలనే యోచన ఉన్నది. జాతీయ ఐక్యతే యీ బిల్లు ఉద్దేశం కూడా.

జాతీయ ఐక్యతను, విచ్ఛిన్నకర శక్తులను బలపరచటం ద్వారా సాధించలేము. దైనందిన వ్యవహారాలలో కూడా అనేకులు విద్యావంతులే విద్యేతరులను రేకెత్తించడానికి ప్రయత్నాలు చేస్తుండటం గమనిస్తున్నాము.

దేశంలో గుర్తించబడిన 14 భాషలకు ఒకే లిపిని ప్రవేశ పెటడం ద్వారా భాషా అసహనాన్ని రూపుమాపలేము.

జీతంతో కరువు భత్యం విలీనం

వేతనాల సంఘం సిఫారసు ప్రకారం కరువు భత్యాన్ని జీతంతో కలపాలనీ, అదనంగా కరువు భత్యంకిందట సరో రు20లు మంజూరు చేయాలని ఉపాధ్యాయ, యన్. జి. ఓ. ఇంజనీర్ల సంఘాలుఆర్థికమంత్రికి విజ్ఞప్తిచేశాయి. కరువు భత్యంలో వివిధ శాఖల మధ్యతేడాలున్నట్లు, ఆంధ్ర తెలంగాణాలలో ఒకే రకపు భత్యంఅమలులోలేనట్లు ఇటీవల వార్తలు వెలువడ్డాయి.

ఈ సందర్భంలో యీ వ్యత్యాసాలను తొలగించమని ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేశారు. ఏదో ఒక పద్ధతినే ప్రవేశపెడితే, ఒకరికి లాభిస్తుంటే, మరొకరికి నష్టం కలుగుతున్నది. అందువల్ల ఇదంతా గందరగోళంగా ఉన్నది. వేతనాల సంఘాన్ని వివరాలు పరిశీలించటానికి నియమించినప్పుడు యీ వ్యత్యాసాలు తొలగిపోగలవనిఆశించారు. కాని క్రొత్త రేట్లవల్ల పరిస్థితి మరింత గందరగోళమైంది.

ప్రస్తుతం ధరలు విపరీతంగా ఉన్నాయి. ఈ ధరలను అరికట్టేయోచన ప్రభుత్వానికిలేదు. కేంద్ర ప్రభుత్వం యీ విషయంలో నిస్సహాయ స్థితిలో ఉన్నది.

ఈ పరిస్థితులో కరువు భత్యాన్ని జీతంలో కలిపి అదనంగా మరో రు. 20 లు కరువు భత్యం చెల్లించాలని ఉద్యోగులు కోరిన కోర్కె సబబుగానే ఉన్నది. ప్రభుత్వం ఈకోర్కెను మన్నించగలదనే విశ్వసించవచ్చు.

స్వతంత్ర పార్టీ
హరిజన సభ్యులు

హైదరాబాద్, సెప్టెంబర్ 4

కరీంనగర్ జిలాలోని పిరిసిల్లలో స్వతంత్రపార్టీ హరిజన సభ్యుల సమావేశం గత వారంలో జరిగింది స్వతంత్రపార్టీ ఆశయాలను వివరించి వారిలో విరివిగా సభ్యులను చేర్చాలని కోరారు. పంజాబు స్వతంత్రపార్టీ నాయకుడు సర్దార్ ఉదమ్‌సింగ్‌సోకెను అర్థం చేసినందుకు పంజాబు పోలీసుల చర్యను గర్హిస్తూ తీర్మానించారు.

స్వతంత్ర భారతంలో ఆయుర్వేద వైద్యం
పూర్వాపరాల పరిశీలన

ఆయుర్వేదము జాతీయవైద్యము. మన ప్రాచీన ఋషులచే మానవకల్యాణనిమిత్తము సర్వలక్షణాలో పీతముగ, సర్వాంగయుక్తముగ, సశాస్త్రీయముగ, త్రికాలాబాధితముగ, సులభముగ, కూర్చబడి ప్రసాదింపబడినది. తదాది యుగయుగాంతములు భారతీయులకే గాక దేశదేశాంతరములందలి జీవుల స్వాస్థ్యరక్షణ, వ్యాధి, చికిత్సలకు సమర్థవంతమై శాస్త్రముగా కళగా పరిపూర్ణ వికాసము నందినది. కాలకారణాంతరములచే నేర్పడినలోటు ఎన్ని ఉన్ననూ నేటికిగూడ అనేక విషయములలో ఉన్నతమని భావింపబడు ఆధునిక వైద్య ప్రతిపాదనలతో సరితూగగల శక్తి కలిగినదిగాను సిద్ధాంతీకరింప బడిన సత్యము కలదిగను నవీన శాస్త్రజ్ఞులనైకులచే గుర్తింపబడినది. మనోరోగములు, మర్మవిజ్ఞానము శస్త్రకర్మల యందలి ప్రయోగ విధానములు, అదృష్టములగు శరీర క్రియాతత్వములు మొదలగు ఆయుర్వేద ప్రతిపాదిత సిద్ధాంతములు ఈ ఆధునిక విజ్ఞాన యుగమున గూడ ఉద్దండ పండితులకే ఆశ్చర్యము కలిగించుచున్నవి.

మనదేశమున జాతీయఉద్యమము ఉప్పొంగి స్వాతంత్ర్య సమరము ప్రారంభింపబడినది. ఆకాలమున వివిధ రంగములందు గూడ జాతీయతా పరిరక్షణకై కటిబద్ధులగు ప్రజలు వివిధ ఉద్యమములు నడపిరి అట్లే ఆయుర్వేద రంగమున గూడ ఉద్యమము ప్రారంభింపబడినది. రాజనీతిజ్ఞులగుఆంగ్లేయులు స్వాతంత్ర్యోద్యమమును బలహీనపరచుటకై అనేక పద్ధతుల నవలంబించుచుండువారు. కాని "స్వరాజ్యము మా జన్మహక్కు"ని గర్జించిన తిలక్, లజపతిరాయి మహాశయుల ముందర వారి ఆటలు సాగలేదు. ఆయుర్వేద విషయమునగూడ వారి ఆటలనితి ప్రసరించినది అల్పసంతోషులగు ఆయుర్వేద వైద్యులు కొందరు అమాయకముగ ఆనాడు ఆంగేయుల నటనను ఆయుర్వేదాభి మానముగాయెంచి హర్షమునువెలిబుచ్చిరి.

కాని ఆంధ్రాయుర్వేద విద్యాపీఠము పరిషత్ తొలుత నుండి అందలి సుం దేశ్యమును తత్ ఫలితము గ్రహించి దానిసప్రతిష్ఠటించినది. భారత సైనికుల చేతని మన స్వాతంత్ర్య సమరమును అణచ ప్రయత్నించినటుల ఆయుర్వేదోద్యమమును గూడ వారి యంత్రాంగమున చేరిన మనవారి ద్వారానే నాశన మొనర్చ ప్రయత్నించి కొంత వరకు కృతకృత్యులైరని చెప్పవచ్చును దాని ఫలితమే నేటి "ఇంటిగ్రేటెడ్" విధానముగి మనము అనుభవించుచున్నాము.

కేరళ ప్రజారోగ్య రక్షణ చికిత్సా విభాగములు ప్రభుత్వ రంగమున పాశ్చాత్య వైద్య విద్యాబ్యాసుల అధీనమున ఉన్నవి. వారందరు నేడు భారతీయులే అయినప్పటికీ జాతీయ భావమును సరిగ గ్రహించని వారగుట చేతనో, వారికి భారతీయ విజ్ఞానమునగల అజ్ఞానమునేనో అనూయాద్వేషకులై భావదాసులై ఆయుర్వేద ప్రోత్సాహమునకు ఆటంకము కలించుచున్నారు అనేక పాశ్చాత్య విజ్ఞానులే ఆయుర్వేద సిద్ధాంతములను గుర్తించుచూ తమ నవీన అవిష్కరణలకు ఆధారములుగా గ్రహించుచుండ భారతీయులైగూడ మన శాస్త్రములను సరిశీలించువారి నేమనవలయునో తెలియకున్నది. "ఆయుర్వేదము బూజుపట్టిన సిద్ధాంతమని"ఒకడునూ, "అది వస్తు ప్రదర్శనశాల యిందుంచుటకు మాత్రమే పనికివచ్చునని ఒకడునూ "అయుర్వేదము నశించిపోయినదని" "మరొకడునూ" ఆయుర్వేదమునగల ఉత్తమ సిద్ధాంతములను మనము గ్రహించి నేర్చుకొనవలయునను" నాయకుడొకడు ఇట్లే అనేక పదముల బాధ్యతాయుత పదవుల నధిష్ఠించిన వారే బాధ్యతారహితముగ పలుకుచుండుట కడు దుస్సాహసము. (భారత ప్రజల ఆయుర్వేదాభిమానుల,వహనశక్తినిదురుపయోగము చేయుచూడు మన మంచితనమును బలహీనముగ భావించుచున్నారేమో యనపలసి వచ్చును.)

ఇటివారి వ్రభావము ప్రభుత్వ అధినేతలగు మన జాతీయ నాయకులపైబడి వారి నలహాలు శిరోధార్యములై తమకు గల పహానుభూతిగూడ కార్యక్షేత్రమున చూపజాలకపోవుచున్నారు. ఇది ఆయుర్వేదాభివృద్ధికి ప్రభుత్వ పక్షమున జరుగుచున్న అన్యాయము. "ఇంగువ కట్టిన గుడ్డకుగల వాసన" వలెనున్న మన జాతీయ నాయకులకుగల స్వల్ప అభిమానము ఉపన్యాస వేదికలపై అనేక విధముల సానుభూతి ప్రకటించుటతోముగియుచున్నది. కాని కార్యక్షేత్రమున "నముద్రమున కాకి రెట్టవలె" ఆయుర్వేదమునకు గూడ అభిమానము చూపుచున్నామని చెప్పుటకో అన్నట్లు ప్రణాళికలలో స్వల్ప యోత్సవము కేటాయించుట మాత్రమే జరుగుచున్నది. కాని అది గూడ ఎట్లు వినియోగింపబడుచున్నదో పరిశీలించిన పరిస్థితి ఆశ్చర్యకరముగనున్నది.

ఆంధ్ర ప్రభుత్వము ఆయుర్వేద విషయమున మిగిలి నితో పోలిస్తే కొంత మెరుగైనదని చెప్పవలసి వచ్చినదే. కాని ఇలచే "ఇంటిగ్రేటెడ్ మెడిసిన్" అని నువివిచేసితిని ఈ విధానము నసుసరించి ఇటీవల ఆయుర్వేదమునపేర కళాశాలలు ప్రారంభింపబడితరువాత ఆయుర్వేదము అసంపూర్ణముగా నున్నదని చూపి పూరించుటకై నవీనవైద్య సిద్ధాంతములను గూడ బోధించుట అవసరమని తలచి ఇంటిని బోధించుట జరిగినది. విదుటకు చాల యోగ్యముగా కనుపించును. కాని స్వల్పకాలములో ఉభయ వైద్యములు బోధించుటచే, ఏ విషయము సందిగ్ధూడ సామర్థ్యము లభించుట "ఆయుర్వేదము అసంపూర్ణము; అందు శారీర విషయములు, ప్రసూతి విభాగము, శస్త్రకర్మలు, నవీన రోగ చికిత్సలు ప్రజారోగ్య రక్షణపద్ధతులు మొదలగునవి లేవ"ని విద్యార్థులకు చెప్పుచూ పై విషయములకు సంబంధించిన మూల తత్వములు వివరించి చెప్పకపోవుటచే అందు తయారైన భావములను, శాస్త్రములను కళలను పోత్సహించి పోషించవలసిన బాధ్యత వారిపై నున్నది సమాజ అభివృద్ధికి మూల స్థంభములలో నొకటియగు ప్రజారోగ్య రక్షణయెడ మనవాయకులు నిర్లక్ష్యముచేసి భావదాస్యము నుండి బయట పడజాలకున్నారు. ఏ దేశమునందైనను ఆ దేశ, సమాజ పరిస్థితులకు అనుకూలమగు వైద్య విధానమును ప్రోత్సహించి ఆచరణయందుంచుట తద్వారా దేశ సౌభాగ్యమును పరిరక్షించుట జాతీయ ప్రభుత్వముల కర్తవ్యమైయుండ మన ప్రభుత్వము నర్వసన్నద్ధమై యుగయుగాలుగా దేశ సౌభాగ్యమును సమర్థవంతముగ తీర్చిదిద్దిన ఆయుర్వేదమును ప్రోత్సహింపకపోగా అనేక కుంటిసాకులతో ప్రతిబంధకముల నేర్పరచుట మన జాతి దౌర్భాగ్యమే యని తలచవలయును.

మన పంచవర్ష ప్రణాళికలలో ఆయుర్వేదముపేర జరుగుచున్న అన్యాయమునుగూర్చి యిదివరకే ప్రస్తావించితిని. రిజిస్ట్రేషన్ పేరున తెలిసియో తెలియకనో ఆయుర్వేదమును అణచివేయుటకు ప్రభుత్వము ఒడిగట్టినదని చెప్పుటకు సాహసించుచున్నాను.

మన తంత్రకరల సిద్ధాంతము ననుసరించి శాస్త్రాభ్యాసము, కర్మసహాభ్యాసములయందు సలక్షణముగ ప్రావీణ్యమునుపొంది పండిత పరిషత్సందు ప్రామాణ్యమును పొందినవారై రాజాజ్ఞనుపడసి వెద్యవృత్తికి ఉపక్రమించవలయును మన ప్రభుత్వముచే "రిజిస్ట్రేషన్" ద్వారా ప్రామాణ్యతపొంది వైద్యవృత్తి నవలంబించవలయుననుట మనము. అంగీకరించితీరవలయును. కాని సుశిక్షితులైన ఆయుర్వేద వైద్యులు తయారై రిజిస్ట్రేషను పొందుటకు తగు అవకాశములు ప్రభుత్వము కలిగించవలయును. అట్లు చేయకముందే ఈ రిజిస్ట్రేషన్ ప్రతిబంధకములవలన స్వశక్తిపైననో వంశపారంపర్యముగనో, గురుకులవాసమునననో వైద్యవిద్య నభ్యసించిన వారుగూడ ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందజాలక పోవుట జరుగును. ఈ విధమున ఉభయ మార్గములు బంధించబడుటచే నియమిత కాలము పిమ్మట ఈ రిజిస్ట్రేషన్ అవుచేయబడి ముందుముందు క్రమముగా ఆయుర్వేద వైద్యులేఉండని పరిస్థితి కల్పింపబడుచున్నది. ఇది అత్యంత ప్రమాదకర విషయముగా ఆయుర్వేద వైద్యులు గుర్తించి తగు చర్యలు ఆలోచింపవలయును. ఆయుర్వేదము నభ్యసించునవకాశములు విరివిగా ప్రభుత్వము కల్గించి అందు ఉత్తీర్ణులైనవారిని మాత్రమే రిజిస్ట్రేషనుకు అర్హులుగాగుర్తించవచ్చును. అట్టి ఏర్పాట్లు జరుగువరకు రిజిస్ట్రేషన్ కాలనియమనము చేయకుండా ప్రభుత్వమును కోరవలయును

ప్రస్తుతము ఆయుర్వేదకళాశాలలు నడుపబడుచున్నవి. ఆయుర్వేదాభివృద్ధి ప్రణాళికలు రచింపబడుచున్నవి. ఇటివాటి నిరపయోగమనకై అనేక కమిటీలు వేయబడినవి. వేయబడుచున్నవి. ప్రజా ప్రభుత్వములు ఇటి కార్యములయందు జాగుచేయుచున్నటి లేక ఉద్యమపిలు రాకుండ కాంతపరచుటకై ఇట్టి కమిటీలను ఏర్పరచుచుండుట స్వభావమైయుండును, ఈ విధమగు కమిటీల వలనను, నమోసుభూత వాక్యముల వలనను ఆయుర్వేదము అభివృద్ధి బొందజాలదని మనము గుర్తించవలయును. ఈ సందర్భమున కేంద్ర ప్రభుత్వము తిరిగి ఒక కమిటిని నియమించినదని వినుచున్నాము ఈ విషయమున ఆయుర్వేద సంస్థలు వైద్యులు సమన్వయతతో మెలగవలయునని హెచ్చరించు చున్నాము.

అట్లే ఆయుర్వేద ఔషధ నిర్మాణ ప్రయోగములయందు గూడ మన జాతీయ ప్రభుత్వపేర్పడిన నాటి నుండి అనేక ప్రతిబంధకములు కలిగించుచున్నది ముఖ్యముగ ఆసవారిష్టముల విషయమై ఎంత హాస్యాస్పదముగా ప్రభుత్వము ప్రవర్తించుచున్నదో మీకందరకు తెలిసిన విషయమే అయియున్నది.

ఆయుర్వేదమున కల్పములకు ముఖ్యద్రవ్యములగు అహిఫేనము, గంజాయి మొదలగు కొన్ని ద్రవ్యములపై విధినిషేధములు ఉంచుట వలన అజీర్ణము, గ్రహణి అతిసారము, జ్వరము, శ్వాస కాస ప్రమేహము. ఉన్మాదము మొదలగు అనేక ప్రధాన వ్యాధులకు చికిత్సలు జరుపుట కష్టముగా నున్నది ఈ ద్రవ్యములు వాటి కల్పములు అతినులభములై బహుళ ప్రయోజనకరములైనవి. ఈ విధినిషేధముల వలన సామాన్యవైద్యులు అనేక రోగములకు పద్యోపలచికిత్సలు చేయజాలక పోవుట జరుగుచున్నది. మరియు ఆయుర్వేద వైద్యులకు నిషిద్ధమైన ఇటి ద్రవ్య కల్పములు విరివిగా అధిక వెలకు అలోపతి పేటెంటు మందులుగా అలదజీయబడి ఉపయోగింపబడుచునే ఉన్నవి. దీనివలన ఆయుర్వేద వైద్యులు ఇబ్బందిపడుట ప్రజలు అధికవ్యయ ప్రయాసలకు లోనగుట మాత్రమే జరుగుచున్నది

ఈ విషయములన్నియు యిటులుండ ఆంగేయప్రభుత్వ వారసత్వదోషమునవో ఏమో మన నాయకులు ఆయుర్వేదాభివృద్ధి మంటుపడుటకు కారణము ఆయుర్వేద వైద్యుల లోటులను చూపుట "ఏకాభిప్రాయము మిలోనేలేనిద మేమేమిచేయుదుము" అని ఆ సందను మనపైననే వేయుచున్నారు ఇట్టి దానిని ఎదుర్కొనితగు మార్గము ప్రభుత్వమునకు చూపవలసిన బాధ్యత మన పైననే ఉన్నది.

విభిన్నత్వమున ఏకత్వము సాధించుట భారతీయ సంస్కృతి సాంప్రదాయి మర్యాదయై యున్నది ప్రాచీన కాలమునుండి మత, సామాజిక, వైజ్ఞానిక, ఆర్థికాది రంగములు విభిన్న దృక్పదములతో నడపిననూ అన్ని రంగములయందు ఏకత్వమును సాధించి వైభవోపేత స్థితికి వచ్చుటకు కారణమైనది. ఆయుర్వేద విషయమునగూడ అటులే అనేక సాంప్రదాయములు ఉద్భవించినమా అట్టివి అన్నియు క్రమవికాసముచెంది ఒకటే సిద్ధాంతమునలీనమై మన సౌభాగ్యమునకు కారణమైనది. ఆ కాలమున భిన్నత్వము మన ప్రాచీనులలోగల నిస్వార్థబుద్ధి సహనత, జాతీయ శీలములవలన అభివృద్ధికి కారణమైనది. నేటి మన భిన్నత్వము అభివృద్ధి మార్గమున ప్రవరింపక స్వార్థ పరత్వము. అసహిష్ణుతవలన మన ఎనాళమునకు జాతీయ శ్రేయస్సుకు భంగకరము అగుచున్నది. ఇటి స్థితిలో జాతీయ ప్రభుత్వము సవ్యముగ ఆలోచించి అభివృద్ధి మార్గమున నడిపించవలయునేగాని విజాతీయ ప్రభుత్వము వలె నెపములు యితరములపై పెట్టి దేశాభివృద్ధి కర సాధనలను నష్ట మార్గమున జరుపక బాధ్యత ఎవరిదో అయినట్లు తటస్థులై ఉండుట అత్యంత శోచనీయము. మనము గూడ అట్టి అవకాశము ఇకమీద కలిగించరాదనిమనవిజీయుచున్నాను మనము విభిన్న పటములనుపొంది మనవ్యక్తిగత జీవనమును గౌరవముగ గడుపుచున్నాము కాని భావి దృష్టితో ఆలోచించిన ఈ గౌరవము ఎంతకాలము నిలబెట్టుకొనగలమో ఆలోచించ వలయును. మన గౌరవము, సమాజ గౌరవముపై ఆధారపడి యుండును. సమాజము శిథిలమై నశించినవాడు వ్యక్తి నిలబడజాలడనుట సత్యము. కనుక మనము మన కాలమును వెళ్ళబుచ్చుటకు మన గౌరవమును నిలబెట్టుకొనుటకు మాత్రమే ఆలోచించక మన జీవితములను మన సమాజమునకు అంకితముచేసి తద్వారా సంఘమునకు, జాతికి, దేశమునకు క్షేమము కలిగించిన వారము కావలయును. ఇది యే భారతీయ సంస్కృతికి మర్యాద కాగలదు.

నెహ్రూలో నల్గురు నాయకుల సమావేశం
అంతర్జాతీయ సమస్యలపై చర్చలు

జలగ్రిడ్, సెప్టెంబరు 3

ఇక్కడ జరుగుతున్న తటస్థ దేశాల బిరాగ్ర సమావేశంలో పాలొంటున్న భారతదేశ ప్రధాని శ్రీ నెహ్రూ మరో నాలుగు దేశాల నాయకులు వేడిక్కడ అంతరంగిక సమాలోచనలు జరిపారు.

అంతర్జాతీయ ఉద్రిక్తతలను సమయించ చేయడానికి తనుకోదగు నిర్మాణాత్మక చర్యలపైన చర్చలు జరిపారు.

జెక్, బలేరియన్ ప్రభుత్వాలు సోవియట్ నిర్ణయాన్ని నమర్థిస్తూ ప్రకటనలు జారీచేసినవి "సామ్రాజ్యవాద" ప్రభుత్వం సైనికసన్నాహాలు దృష్ట్యా సోవియట్ చర్య సమర్థనీయమైనదే నని ఆ ప్రభుత్వాలు అభిప్రాయపడాయి.

నూజివీడు నియోజక వర్గంలో కాంగ్రెసు అభ్యర్థి
పరిశీలకుల, సాక్ష్యసేకరణ

నూజివీడు సెప్టెంబరు 4
(ఆంధ్రభూమి ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అదేశాను సారంనియమించబడిన కాంగ్రెసు ఎన్నికల పరిశీలకులు శ్రీ బి పాండురంగారెడ్డి, శ్రీ పి. వి. నరసింగారావు గారలు ఇచ్చటకు గత నెల 29 న వచ్చారు

నూజివీడు నియోజక వర్గంలో కాంగ్రెసు శాసనసభ అభ్యర్థిత్వం కోరుతూ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యం ఆర్ అప్పారావు నూజివీడు మార్కెటింగ్ సొసైటి అధ్యక్షులు శ్రీ మాదల వెంకటరావు శ్రీ కుదరవల్లి విశ్వేశ్వరరావు గారలు దరఖాస్తులు చేశారు.

ఈ నియోజక వర్గంలోని, మండల కాంగ్రెసు సభ్యులు, తాలూకా పటణ కాంగ్రెసువారు అందరు శ్రీ అప్పారావుగారి అభ్యర్థిత్వాన్ని బలపర్చారు. సహకార బ్యాంకు అధ్యక్షులు, మునుసూరు సమితిలోని పెక్కుమంది పంచాయితీ అధ్యక్షులు శ్రీ మాదాల వెంకటేశ్వరరావు అభ్యర్థిత్వాన్ని బలపర్చారు. కమ్యూనిస్టు సహకారంతో ఎన్నికైన పంచాయితీ అధ్యక్షులు అందరూ కూడా శ్రీ మాదల వెంకటేశ్వరరావును బలపరుచుట ఈ తాలూకాలోని విశేషంగా భావిస్తున్నారు. ఈ నియోజక వర్గంలో కమ్యూనిస్టు పార్టీ ప్రాబల్యం పూర్తిగా తగ్గిపోయిందనుటకు ఇదొక నిదర్శనంగా భావిస్తున్నారు. ఈ నియోజక వర్గంలో కాంగ్రెసు టిక్కెటు శ్రీ యం.ఆర్. అప్పారావుకే ఇవ్వటం న్యాయమని భావిస్తున్నారు శ్రీ అప్పారావు గారికి వ్యతిరేక వర్గం కూడా బలంగా ఉన్నది.

విద్యా పరిశోధనలకు పంచవర్ష ప్రణాళిక
శ్రీ కె. వేదాంతాచారి ఉద్బోధ

హైదరాబాద్, సెప్టెంబర్ 4

ఉపాధ్యాయులు అయిదు రకాల పరిశోధనలు చేయాలని ఉస్మానియా విశ్వ విద్యాలయ ప్రొఫెసర్ శ్రీ కె. వేదాంతాచారి ఉపాధ్యాయ గోష్ఠి ప్రథమ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఉద్బోధించారు విద్యా పరిశోధనా సంఘం వారి ఆధ్వర్యాన మొన్న సాయంకాలం వై. యం. సి. ఎ లో యీ సభ జరిగింది.

ఈ సంఘం ఒక పంచవర్ష ప్రణాళికను చేపట పరిశోధనలు సాగించాలని శ్రీ వేదాంతాచారి ఉద్బోధించారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి జోహారాబేగం విద్యా పరిశోధనా సంఘ లక్ష్యాలను గురించి ప్రసంగించారు.

ఈ సంఘ కార్యదర్శి శ్రీ సి. యస్. సుబ్బారావు అతిథులను పరిచయం చేశారు.

ప్రభుత్వ ట్రైయినింగు కాలేజి లెక్చరర్ శ్రీ సి వెంకటరమణ. ఎడ్యుకేషన్ కాలేజి అధ్యాపకురాలు శ్రీమతి అనిమాకమాల్ మున్నగు వారు ప్రసంగించారు.

సంఘ కార్యదర్శి. అగర్వాల్ హిందీ హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ విశ్వనాథ వర్షాద్ వందన సమర్పణ చేశారు.

లోక్‌సభకు శ్రీ కె. లింగరాజు
అధిక సంఖ్యాకులు బలపరచినట్లు వినికిడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
రాజమండ్రి, సెప్టెంబరు 4

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు వారిచే తూర్పు గోదావరి జిల్లాలో రానున్న ఎన్నికలలో అభ్యర్థులుగా నిల్వగోరే వారి దరఖాస్తుల బలాల గురించి పరిశీలించే నిమిత్తం నియమించబడిన-శ్రీ అలపాటి వంకట్రామయ్య (తెనాలి) శ్రీ కె. ఎస్. నారాయణ (సికిందరాబాదు) గారలు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రుద్రరాజు రామలింగరాజుగార్లు ఆగస్టు 31 తేదీ సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటలకూ అభ్యర్థులనూ, వారి వారిని బలపర్చిన కాంగ్రెసు సంఘాల ప్రతినిధులూ- పంచాయితీల అధ్యక్షులూ పురపాలక సభ్యులూ యితర సంఘాల ప్రతినిధి వర్గాలవద్ద అభిప్రాయాలు సేకరించారు. బూదగుపూడి నియోజకవర్గం రిజర్వు సీటుకు శ్రీ బత్తిన సుబ్బారావు (ప్రస్తుత సభ్యుడు) నే మెజారిటి సభ్యులు బలపర్చినట్లున్నా వారంతా లోకసభకు శ్రీ కొర్రిపాటి లింగరాజు అభ్యర్థిత్వాన్ని బలపర్చినట్లూ - కోదుకొండ (జనరలు) లో శ్రీ కాండ్ర వీరన్న చౌదరి (కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు) శ్రీ అడ్డిలి సత్యనారాయణ మూర్తి (తాలూకా కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు) యిరువురకూ దాదాపు సమానంగా అభిప్రాయాలు వచ్చినట్లూ - లోకసభకు శ్రీ లింగరాజు శ్రీ నల్లారెడి నాయుడుగార్లకు గూడా సమానాభిప్రాయాలు లిచ్చినట్లూ తెలుస్తున్నది.

జనవాణి
గ్రామసేవకుల సమస్యలు

ఆర్యా,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రణాళికాభివృద్ధి అడిషనల్ కమిషనరు 1958 అక్టోబరు 9 న జారీ చేసిన ఉత్తరువుల ప్రకారం 1958 నవంబరు 1 నుండి 36 గురు విలేజి లెవల్ వర్కర్లకు గ్రామసేవకులకు రు 100-5-120 స్కేలుమీద సెలక్షన్ గ్రేడ్ విలేజి లెవల్ వర్కర్లుగా ప్రమోషను ఇచ్చి ఉండిరి

ఈ పద్ధతిని అనగా ఈ 36 గురికి రెండున్నర సంవత్సరములు లగాయతు మూడు సంవత్సరములకు 100 బేసిక్ జీతముగనే యిచ్చియుండిరి కాని దురదృష్టవశాత్తు రివైజ్డ్ వేతనాల స్కేల్సు కమిటీవారు రు. 100 నుండి 75 రు లకు తగ్గించి యున్నారు. జి. వో నెంబరు 73 జనవరి 9 మరియు యం. యస్. నెంబరు 1044 1959 జూన్ 24 ప్రకారం పేకమిటి స్పెషల్ ఆఫీసరుగారు మా వంద రూపాయల బేసిక్ జీతమును రు. 75 లకు తగ్గించివేసి 1958 నవంబరు 1 నుండి యిచ్చిన తేడా జీతమును అనగా నెల ఒక్కంటికి బేసిక్ జీతములో రు 25 తగ్గించుటయేగాక రు 75 ల బేసిక్ జీతములో శివపంతు జీతమును అనగా మరియొక 25 రు. లును ఎక్సెస్‌గా యిచ్చాము అని నెపంతో రికవరీ చేయుచున్నారు. ఈ 36 గురు విలేజి లెవల్ వర్కర్లు ఎన్నిసార్లు డిపార్టుమెంటల్ హెడ్‌కు విన్నవించుకొని నప్పటికి తిరస్కరించుచున్నారు. మాగోడు వినువారు ఎవరూలేరు. జి. వో. నెం. యస్. 1044 1959 జూన్ 24 5[ఎ] పేరాలో అమాల్గమేంట్సు అల్‌రెడీ డ్రాన్ అనేదాని క్రింద రక్షణ యిచ్చాము అని అన్నారు. మా విషయంలో ఈ సూత్రాన్ని కూడ పాటించలేదు.

కాస్తో కూస్తో ప్రభుత్వోద్యోగికి లాభించే యండగా మా 36 గురు విలేజిలెవల్ వర్కర్లకు మాత్రం లాభం చేకూరలేదు పైగా 1958 నవంబరు నుండి యిచ్చిన సొమ్ము తిరిగి వసూలు చేయుట మొదలు పెటారు. జీవనవ్యయం పెరిగియున్నది. ప్రతి వదారము బరీదు అధిక ధరలచే నుండిపోవుచున్నది. ఉత్సాహముతో పనిచేయుచున్న విలేజి లెవల్ వర్కర్లు విరుత్సాహపడుచున్నారు.

1956 - 57 సంవత్సరములల్లో పెలెక్టు కాబడి 1958 నవంబరు 1 తరువాత అప్పాయింటుమెంటు కాబడిన పోషల్ ఎడ్యుకేషన్ అర్హనైజర్లకు జి వో. యమ్ యస్. 1960 జూన్ 21 జి ఓ ప్రకారం స్కేరివైజ్డ్ స్కేలు అయిన రు. 125 బేసిక్ జీతమును యిప్పుడు యిచ్చుచున్నారు. ఈ విధముగానైనా మా 36 గురు విలేజి లెవల్ వర్కర్ల కేసులను పరిశీలించి పూర్వపు బేసిక్ జీతము 100 రు. లనే నిర్ణయించి మా దగ్గర వసూలుచేసిన మొత్తాన్ని నిలిపివేస్తూ ప్రత్యేక ఉత్తరువులు ప్రభుత్వమువారు జారీచేయాలని కోరుతున్నాము.

అమ్మనబ్రోలులో కాళ్లకూరి సుబ్బారావు గుంటూరు జిల్లా విలేజి లెవల్ వర్కరు

* * *

పార్టుహేండ్సు, టైపురైటింగ్

ఆర్

సింగరేణి బొగ్గుగనులలో కేంద్రం పెట్టుబడి

రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినట్లు ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాదు, సెప్టెంబరు 4

సింగరేణి బొగ్గు గనులలో కేంద్ర ప్రభుత్వం పెట్టదలచిన రు 20 కోటి పెట్టుబడికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినటు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేడు విలేకరులతో అన్నారు.

తృతీయ పంచవర్షప్రణాళిక చివరిదశ నాటికి ఈ గనులలో బొగ్గు ఉత్పత్తిని 7 మిలియన్ల టన్నులకు పెంచాలనే లక్ష్యం యీ పెట్టుబడి వల్ల సాధ్యం కాగల దన్నారు.

ఈ కంపెనీ యాజమాన్యాన్ని కేంద్రానికి బదిలీ చేసే పరతుపైనే కేంద్రం యీ పెట్టుబడి పెట్టుతున్న దన్నారు.

ప్రస్తుతం యీ బొగ్గుగనులలో రాష్ట్ర ప్రభుత్వ వాటా 58.3 శాతం కేంద్రం వాటా 40 శాతం, మిగిలింది వ్యక్తిగతంగానికి ఉన్నది. 1958 లో యీ గనులనుంచి వచ్చిన లాభం రు. 38 లక్షలు.

చేనేత పరిశ్రమ

ఈ రాష్ట్రానికి కేటాయించిన రెండున్నర లక్షలు కండెలు చాలా స్వల్పమనీ, యీ సంఖ్యను పెంచమని కేంద్రాన్ని కోరతామని అన్నారు.

బొంబాయికి 70 లక్షల కండెలు మద్రాసుకు 30 లక్షల కండెలు ఉండగా ఆంధ్ర ప్రదేశ్‌కు 2 లక్షలు మాత్రమే కేటాయించారు

త్రవ్వకాలలోను ఒక మూలు ఖనిజాన్ని నెలకొల్పేటు చూస్తామన్నారు. ఈ విషయంలో రాయలసీమకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.

శ్రీకాకుళంలో కొత్తబ్యాంకు ప్రారంభోత్సవం

శ్రీకాకుళం, సెప్టెంబరు 4

1961 జూలై 8 వ తేదీన శ్రీకాకుళంలో జరిగిన అధికార అనధికార ప్రముఖుల ప్రత్యేక సమావేశంలో జాతీయ బ్యాంకు మంత్ర డైరెక్టరు మాట్లాడుతూ శ్రీకాకుళాల పొదుపు పథకానికి ప్రత్యేక విరాళాలు సేకరించాలని కోరి వేశారు. సమావేశంలోనే రు 59800 ల వరకు వసూలయ్యాయి. పోంపేటలో కొత్తగా ప్రారంభించిన వైశ్యసంఘ దర్శనాలకు 1961 జూలై 8 వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, శ్రీ డి. సంజీవయ్య ప్రారంభోత్సవం చేశారు. యీ ధర్మశాలలో 32 గదులున్నాయి. దీని నిర్మాణ వ్యయం అంచనా రు. 45000 లు ఉండగా 24 గదులు నిర్మించే ప్రతిపాదన ఉన్నదని వైశ్య సంఘం కార్యదర్శి తెలిపారు. 16 గదులను స్వంత ఖర్చులో నిర్మించడానికి 16 మంది వాగ్దానం చేశారు. అమదాల వలస బాక్‌లోని పర్వగ్రామంలో 1961 జూలై 7 వ తేదీన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికి ముఖ్యమంత్రి పునాది రాయి వేశారు. ఈ కేంద్రం నిర్మాణానికి పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. రాజగోపాలరావు రు 10,000 లు విరాళంగా యిచ్చారు. శాసన సభ్యుడు శ్రీ టి. పాపారావు సమావేశానికి అధ్యక్షత వహించారు సంతకావటి గ్రామంలో పూర్వ విస్తరణ బ్లాకుకు 1961 జూలై 7 వ తేదీన ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ జిల్లాలో దీనితో కలుపుకొని 24 బ్లాకులు వున్నవి.

రోడ్ల వంతెనలు

ప్రభుత్వం మంజూరు చేసిన 28 పనులను హైవేస్ శాఖ మొదలు పెట్టింది. 1961-62 సం. నికి ప్రభుత్వం మంజూరు చేసిన రు. 3 59 000 ల మొత్తంలో 1961 జూన్ వరకు రు. 2,77,256 లు ఖర్చు పెట్టారు మంజూరైన 28 పనులలో ముఖ్యమైన రహదార్లు పై 10 చిన్న వంతెనలు నిర్మించే పనులు కూడా చేరి వున్నాయి చక్కెర ఉత్పత్తి కేంద్రాలకు రోడు వేసే పథకం క్రింద 3 కొత్తరోడ్ల నిర్మాణాన్ని జిలా పరిషత్ చేపట్టింది. 1961-62 సం. లో పిటి కొరకు రు 55 250 లు మంజూరైనవి యీ సంవత్సరం మొత్తం రు 51 454 లు పిటి పై ఖర్చు చేశారు

1961 ఏప్రిల్ 1 వ తేదీ నుండి 31 జూలై వరకు 10 గ్రామాలకు వర్తించే 9 గ్రామ పరపతి సంఘాలను స్థాపించారు యీ సంఘాలో 701 మంది సభ్యులను చేర్చుకున్నారు. స్వల్పాదాయ వర్గాల, గృహ నిర్మాణం పథకం క్రింద గృహ నిర్మాణ సంఘాలకు మొత్తం రు11200 లను అప్పుగా యిచ్చారు చిన్న మొత్తాల పొదుపు పథకం క్రింద రు 2,602లు వసూలు చేశారు 1961 జూలై నెలలో సమాచారశాఖ 11 చలన చిత్రప్రదర్శనలు నిర్వహించింది. 8650 మంది ప్రదర్శనలకు హాజరయ్యారు.

ఫిరోజ్ గాంధి స్మారకోపన్యాసం

ప్రతియేటా ఢిల్లీలో ఏర్పాటు

న్యూఢిల్లీ సెప్టెంబర్ 4

ఫిరోజ్ గాంధి స్మారక వితండాపాటియేటా సెప్టెంబర్ 8 తేదీన ఢిల్లీలో "ఉపన్యాస సదస్సు" నేర్పాటు చేయుటకు ఫిరోజ్ గాంధి స్మారక సంఘం వారు నిర్ణయించారు

ఈ సంవత్సరం పార్లమెంటరీ వ్యవస్థ స్వామ్యం తీరుతెన్నులు" గురించి బ్రిటిష్ రాయబారి సర్ పాల్ గోరెబూత్ అర్థిక శాస్త్రవేత్త వి కె ఆర్ వి. రావుగారలను అహ్వానించారు.

అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలు

36 దేశాలు పాల్గొంటాయట

ఢిల్లీ, సెప్టెంబరు 4

భారత ప్రభుత్వం న్యూఢిల్లీలో ఏర్పాటుచేస్తున్న అంతర్జాతీయచలన చిత్రోత్సవంలో 36 దేశాలు పాల్గొంటాయి ఈ ఉత్సవాలు అక్టోబరు 27 నుండి నవంబరు 2 వరకూ జరుగుతాయి. అమెరికా దేశమే గాక అక్కడినుండి కొన్ని ప్రత్యేక ఏజన్సీలవారు గూడా ఈ ఉత్సవాల్లో పాల్గొనేందుకు సంసిద్ధమవుతున్నారు

ఈ కారణం వల్ల తగిన సమయం కూడా సమ్చేందుకై, కలకత్తా మద్రాసు, బొంబాయిల్లో జరవ నిశ్చయించిన చలన చిత్ర వారోత్సవాల తేదీలను భారత ప్రభుత్వం చిత్ర పరిశ్రమక వేత్తలు మార్పు చేశారు

రాజధాని - విశేషాలు

హోటళ్ళ పరివేళలు

హైదరాబాదు సెప్టెంబరు 4

విశాల హైదరాబాదు నగరంలోని హోటళ్ళ రెస్టారెంటు భోజనశాలలను యేరోజునకూడా ఉదయం 5 గంటలకు పూర్వం తెరుచుకూడదని రాత్రి 12 30 గంటల తరువాత తెరచి వుండకూడదని పోలీసు కమీషనర్ ఆదేశం

పన్ను మినహాయింపు

1957 సం రపు ఆంధ్ర ప్రదేశ్ సాధారణఅమ్మకంపన్ను చట్టం 5 వ సెక్షన్‌లోని 8 అ సబ్ సెక్షన్ క్రింద యెలక్ట్రికల్ హీయరింగ్ ఎయిడ్స్‌పై విధించెడి అమ్మకం పన్ను మినహాయించినట్టు ప్రభుత్వం ప్రకటించింది

పురపాలక సంఘాల ప్రత్యేకాధికారులు

పదవీకాలం పొడిగింపు

హైదరాబాదు సెప్టెంబరు 4

తూర్పు గోదావరి జిలా తుని రామచంద్రాపురం లలో 1961 అక్టోబరు 1 వ తేదినుండిమరో 6 మాసాలవరకు లేదా యీలోగానే ఎన్నికలైతే అధ్యక్ష ఎన్నికకూ అయ్యేవరకు మునిసిపాలిటీల ప్రత్యేకాధికారుల పదవీకాలం పొడిగించాలని ప్రభుత్వం ఆదేశించింది అట్లే శ్రీకాకుళం జిల్లా పార్వతీపురంలో 1961 అక్టోబరు 1 వ తేదీనుండి మరో నెల రోజుల వరకు ప్రత్యేకాధికారి పదవీకాలం పొడిగించాల్సిందిగా కూడా ప్రభుత్వం ఆదేశించింది

నగరానికి మైసూరు గవర్నర్ రాక

1961 సెప్టెంబరు 18 వ తేదీన సాయంత్రం మైసూరు గవర్నర్ బెంగుళూరు నుంచి విమానంలో హైదరాబాదుకు వస్తారు మర్నాడు ఉదయం విమానంలో బెంగుళూరుకు వారు తిరిగి వెళ్తారు

అబ్కారీశాఖమంత్రి పర్యటన

లఘు పరిశ్రమలు, అబ్కారీ శాఖల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ. 1961 సెప్టెంబరు 6 వ తేదీన పగలు 1 గంటకు వరంగలు వెళ్తారు. 1961 సెప్టెంబరు 7 వ తేదీన మధ్యాహ్నం 12-30 గంటలకు తిరిగి హైద్రాబాదుకు వస్తారు

గుంటూరు కార్మిక వివాదం

గుంటూరులోని పడర్తి రత్నం అండ్ కంపెనీ పొగాకుల యజమానులకూ షేక్ మీరాసాహెబ్ అనే డ్రైవరుకు మధ్య అతన్ని పనిలో నుంచి తొలగించిన విషయంలో ఏర్పడిన పారిశ్రామిక వివాదం పరిస్థితి తీవ్రమై గుంటూరులోని కార్మిక వివాదాల న్యాయస్థానానికి నివేదించబడినది ఈ వ్యవహారంలో గుంటూరు పట్టణ పొగాకు కార్మికసంఘం, శ్రీ మీరా సాహెబుకు వ్యతిరేకంగా మారుతున్నది

తెలంగాణా వీధిబడి ఉపాధ్యాయ సంఘం

నూతన అధ్యక్షుడి కార్యదర్శుల ఎన్నిక

హైదరాబాదు సెప్టెంబరు 4

గత ఆదివారంనాడు జాంబాగ్‌లోని శ్రీ వందేమాతరం రామచందర్ రావు కార్యాలయంలో తెలంగాణా వీధి పాఠశాల ఉపాధ్యాయులసంఘ సమావేశం జరిగింది ఈ సమావేశములో శ్రీ సందేమోతరం వీరభద్ర రావును అధ్యక్షులుగను శ్రీ శేషమ రాజును కార్యదర్శిగను ఎన్నుకున్నారు

చార్ కమాన్ సంఘర్షణలు

పురపాలక సంఘంలో వాయిదా తీర్మానం

హైదరాబాద్ సెప్టెంబరు 4

ఇటీవల చార్‌కమాన్ వద్ద పరిధి బజారులో పురపాలక సంఘ సిబ్బంది జరిపిన అత్యాచారాలపై యీ నెల 6 న పురపాలక సంఘ సమావేశంలో వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించడానికి కొందరు సభ్యులు నోటీసిచ్చారు

అక్రమ కట్టడాలను వరుసగొట్టగా పోగైన చెత్త చెదారాన్ని ఇంతవరకూ పురపాలక సంఘ అధికారులుగాని, దుకాణాదార్లుగాని తొలగించలేదు అల్లర్లేవీ లేకుండాపోలీసు బందోబస్తును ఇక్కడ ఏర్పాటు చేసి ఉంచారు.

నగల వర్తకుల రాయబారం ఒకటి త్వరలోనే ముఖ్యమంత్రిని కలుసుకొని 'యదార్థ' విషయాలను తెలియచేయనున్నట్లు తెలుస్తున్నది

దేవనాగర లిపికి సుస్వాగతం

హైదరాబాదు సెప్టెంబరు 4

తెలంగాణాలోని 9 జిల్లాలకు సంబంధించిన హైదరాబాదు హిందీ ప్రచారసభ యిటీవల ఢిల్లీలో ముఖ్యమంత్రుల సమావేశంలోని దేశంలోని భాషలన్నిటికి దేవనాగరలిపి ఉండాలనే నిరయాన్ని బలపరుస్తూ దేవనాగర లిపికి సుస్వాగతం చెప్పింది.

ఈ సభ కేంద్ర నిర్వాహక వరంవారు, దేవనాగరలిపి జాతిసమైక్యతకు భావసామీప్యతను అతిత్వరలో సాధించేందుకు తోడ్పడుతుందని అన్నారు.

నిజాంకళాశాల కన్నడ సంఘం ఎన్నికలు

హైదరాబాదు, సెప్టెంబరు 3

నిజాం కళాశాల కన్నడ సంఘం అధ్యక్షుడుగా శ్రీ కె వెంకోబరావు (బి. ఎ ఫైనల్) ఎన్నికైనారు ఉపాధ్యక్షుడుగా శ్రీ వసంత్‌సాది (బి ఎ. ప్రథమ సంవత్సరం) కార్యదర్శిగా శ్రీ శ్రీ రాఘవేంద్రజోషి (బిఎస్. సి ఫైనల్) ఎన్నికైనారు.

నాయకత్వం చేపట్టేందుకు విద్యార్థుల తయారుచేయాలి

వివేకవర్ధని సమావేశంలో గవర్నర్ సచార్ ఉద్బోధ

హైదరాబాదు, సెప్టెంబరు 4

భావికాలంలో దేశనాయకత్వం చేపట్టి నిర్వహించేందుకు వీలుగా, యీ కాలపు విద్యార్థులకు సముచిత శిక్షణ యివ్వాలని గవర్నర్ బీమసేనసచార్ ఉద్బోధించారు.

స్థానిక వివేకవర్ధని విద్యాసమితి అధ్యాపకులు విద్యార్థుల సంయుక్త సమావేశంలో పాల్గొంటూ అధికార వికేంద్రీకరణ పథకం సఫలం కావాలంటే రాజకీయాలతో నిమిత్తంలేని ఉత్తమనాయకులు అవసరమనీ విద్యాసంస్థలు అలాంటి నాయకులను తయారు చెయ్యాలనీ వారన్నారు విద్యారంగంలో వివేకవర్ధని విద్యాసంఘం చేస్తున్న కృషిని ప్రశంసించి భవిష్యత్తులోకూడా యిట్లే సమర్థకోత్సాహంతో సేవ జయాలనీ ఆశించారు సమావేశానికి ముందు గవర్నర్ గారు వివేకవర్ధని శాఖాశాలకు కొత్తగా ప్రారంభించిన ఏ ఎం ఐ ఇ తరగతిని సందర్శించారు

గవర్నర్‌కు స్వాగతం చెబుతూ విద్యాసంస్థ ప్రగతిని శ్రీ జస్ వి నాయక్ (ఉపాధ్యక్షులు) సమీక్షించారు నగరంలో 15 విద్యాసంస్థలు యీ సంఘ ఆధ్వర్యమున నడుస్తున్నాయి అన్నిటిలోనూ కలిసి మొత్తం 4500 మంది విద్యార్థులకు 300 మంది అధ్యాపకులు శిక్షణ యిస్తున్నారనీ వారి వేతనాలు రు 5 లక్షలు వరకు చెల్లిస్తున్నట్లు వారు వివరించారు.

కార్యదర్శి శ్రీ సుధాకర్ మాటాడుతూ యోగ్యులైన విద్యార్థులు కూడ ఇంజనీరింగు కళాశాలల్లో ప్రవేశం లభించక యిబ్బంది పడుతున్నారనీ అలాంటి వారందరికి యీ ఏ. యం ఐ ఇ తరగతులు అత్యంత ప్రయోజన కరమనీ క్రమంగా యీ విభాగం వృద్ధిచెంది సాంకేతిక విద్యానిపుల కొరతగానో తోడ్పడగలదనీ అన్నారు

నెలికుదురులో క్రొత్త పోలీసు స్టేషన్

హైదరాబాద్ సెప్టెంబరు 4

మహబూబాబాదు తాలూకాలోని నెలికుదురులో నూతనంగా ఒక పోలీసుస్టేషన్‌ను ప్రాంగణి బాదవెముల్లి కుమరగుంట్ల గునేర్లి ముప్పారంకలన్ మున్నగు నాలుగు గ్రామాలను యీ పోలీసుస్టేషన్‌క్రింద చేర్చారు

ప్రయాణీకుల రైలు రెండెడ్లబండి డీ

రెండు ఎద్దులు మృతి బండివాడికి గాయాలు

హైదరాబాదు సెప్టెంబరు 4

మన్నాడ్ పూనా అప్ పాసెంజర్ రైలు రెండెడ్ల బండిని ఢీకొనడంతో రెండు ఎద్దులూ మరణించాయి బండితోలేవానికి తీవ్రంగా గాయాలు తగిలాయి

వాగరాల్ తాదూర్ స్టేషనుమధ్య ఈ దుర్ఘటన జరిగింది బండి తోలేవానికి వైద్య చికిత్సచేసి అదే రైలుమీద రోటిగాం స్టేషన్‌కు తీసుకు వెళ్ళారు.

శివకుమార్‌లాల్ ఫుట్‌బాల్ పోటీ

ఆంధ్ర ప్రదేశ్ పోలీసు బృందం గెలుపు

హైదరాబాదు సెప్టెంబర్ 4

నేడిక్కడజరిగిన అఖిల భారత శివకుమార్‌లాల్ ఫుట్‌బాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ బందువారు ఇఎమ్ ఇ కేంద్రాన్ని ఒకగోలు తేడాతో ఓడించారు

ఆర్థిక రాజకీయ రంగాల్లో పోర్చుగల్‌ను బహిష్కరించాలి

ఆఫ్రోఏషియాదేశాలకు మొజాంబిక్ ప్రజాస్వామ్య యూనియన్ విజ్ఞప్తి

బెల్గ్రేడ్, సెప్టెంబరు 4

పోర్చుగల్‌ను ఆర్థికంగా, రాజకీయంగా బహిష్కరించేందుకు కేంద్రీకృత చర్యలు తీసుకోవాలని ఆఫ్రో-ఆసియా దేశాలవారికి మొజాంబిక్ జాతీయ ప్రజాస్వామ్య యూనియన్ నేడు విజ్ఞప్తి చేసింది.

24 తటస్థ రాజ్యాల సమావేశంలో మొజాంబిక్ యూనియన్ పంపిన విజ్ఞప్తి పత్రం అందరికీ అందజేయటం జరిగింది ఈ పత్రం పై యూనియన్ ప్రధాన కార్యదర్శి పి జి, మల్లాయి యీ, అధ్యక్షులు ఎస్ ఎ ఎంబీ సంతకాలు చేశారు.

జులైనాటికి మొజాంబిక్‌లో 20 వేలమంది పోర్చుగీసు లైవికులు వున్నారనీ, తూర్పు ఆఫ్రికాప్రాంతంలో వున్న యురోపియనందరికీ ఆయుధ సంపత్తి సమకూర్చటం జరిగిందనీ, ఈ పత్రం వివరిస్తున్నది. టాంగనీకా, వ్యాసాలాండులతో గల సరిహద్దు సంబంధాలు బంధింపబడాయని సరిహద్దులంతా సైనికుల అజమాయిషీ క్రింద వున్నాయనీ ఈ పత్రం పేర్కొంటున్నది.

గత జులైలో మొజాంబెక్ కాలువలో "సేఫ్" అనే సైనికదళాలను చేరవేసే ఓడను ముంచటం వల పోర్చుగల్ రహస్యంగా చేస్తున్న సైనిక సన్నాహాలగుట్టు ప్రపంచానికి వెలడిఅయిందని గూడా ఈ పత్రం వివరించింది.

"స్వాతంత్ర్యాన్ని వాంఛించే దేశాలన్ని సమైక్యం కావాలి," అని ఈ పత్రం విజ్ఞప్తి చేసింది

దేశభక్తి ఉద్యమాల్లోపాల్గొంటున్న అఫ్రికన్లందరినిపోర్చుగీస్ ప్రభుత్వం నిర్బంధించి జైదులపాలు చేస్తున్నదని ఈ పత్రంలో ఉల్లేఖింపబడి వున్నది

పోర్చుగల్ పలసత్వ దుశ్చింత దారుణ కాండలను అరికట్టాలనీ ఈ సంఘటనలపై విచారణ జరిపేందుకు ఒక సంఘాన్ని నియమించటం సముచితమనీ, ఈ యూనియన్ మరీ మరీ కోరింది

నావికాదళం విన్యాసాలు

శ్రీ సంజీవయ్య కూడా తిలకిస్తారు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 4

కొచ్చిన్ బొంబాయి రేవులమధ్య జరిగే భారతీయ నావికాదళం విన్యాసాలను తిలకించే ప్రముఖులలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య కూడా ఒకరు. పై విషయాన్ని శ్రీ సంజీవయ్య నేడు పత్రికావిలేఖరుల సమావేశంలో వెల్లడించారు. ఒక నౌకపై యెక్కడం తనకిదే మొదటసారి అనికూడా ఆయన అన్నారు.

విన్యాసాలను తిలకించమని శ్రీ సంజీవయ్యను రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ ఆహ్వానించారు.

ప్రతి జిల్లాకు ఒక సూలు మిల్లు

ఆంధ్రకు కేటాయించిన కదుళ్ళపంపిణీ విధానంపై శ్రీ సంజీవయ్య వివరణ

హైదరాబాదు, సెప్టెంబర్ 4

ప్రతిజిల్లాకు ఒక సూలు పడుకుమిల్లు వుండేలా ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన రెండున్నర లక్షల కదుళ్ళను పంపిణీ చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించారు.

జిల్లాలవారీ కేటాయింపులు జరిగేటప్పుడు మూలు పడుకు మిలు లేని జిల్లాలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. గిరాకీకంటె తక్కువగా కదుళ్ళను కేటాయించారన్నారు. ఇంతవరకూ అందిన దరఖాస్తులనుబట్టి కదుళ్ళను కేటాయించాలంటె ఏడు లక్షల కదుళ్ళు అవసరమవుతాయన్నారు.

రాయలసీమలో క్షామని వారణకు శాశ్వత చర్యలు

కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల మధ్య త్వరలోనే చర్చలు

హైదరాబాదు, సెప్టెంబర్ 4

రాయలసీమలోని క్షామప్రాంతాలలో శాశ్వత క్షామనివారణ చర్యలను గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రప్రభుత్వం ప్రతినిధుల మధ్య త్వరలోనే చర్చలు జరుగుతాయని ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో వెల్లడించారు

యాదవ సంఘంచే శ్రీ కృష్ణజయంతి

సికిందరాబాద్ సెప్టెంబరు4

ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం అధ్యక్షులు శ్రీ పోలం వీరయ్య అధ్యక్షతన యీ నెల 2 వ శ్రీ కృష్ణజయంతోత్సవం జరిగింది దాదాపు వెయ్యి మంది సంఘీయులు పాల్గొన్నారు.

వాటిరాత్రి భజన జరిగింది కార్యదర్శి శ్రీ గడ్డం మల్లయ్య అహ్వానితులకు వందన సమర్పణ చేశారు.

పంజాబీసుబాను బ్రిటిషర్లకు దత్తం

:(o):

తారాసింగ్ వైఖరి వెల్లడి

అయిందని కాంగ్రెస్‌విమర్శ

అమృతసర్, సెప్టెంబరు 3

పంజాబీసుబా సమస్యవిషయంలో ఐక్యరాజ్యసమితి జోక్యం కల్పించుకునే పక్షంలో తాము నిరశనదీక్ష విరమించ వసిదంగా నున్నట్లు మాస్టర్ తారాసింగ్ చేసిన ప్రకటన చాలా అసంబద్ధంగా వుంది అతడి విపరీత దృక్పథాన్ని బయట పెట్టిదని అమృతసర్ నగర కాంగ్రెస్ సంఘం నేడు ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది.

మధ్యవర్తులుగా ఇదరు బ్రిటిషువారిపేర్లను పేర్కొనటం ఎవరో విదేశీయుడుసూచించాడనిపైవిధంగా ప్రకటన చేయటం మరింత విచిత్రంగా వున్నదని ఈ ప్రకటన వ్యాఖ్యానించింది.

బ్రిటిషువారిపట్ల తారాసింగ్ అభిమానాన్ని నిశితంగా విమర్శిస్తూ, వీరు భారత దేశపాలనగూడా బ్రిటిష్ వారే చేయటం సమంజసమని సూచించి మరో రోజుగూడా రావచ్చునని ఈ సంఘం అభిప్రాయపడ్డది.

పంజాబీసుబా ఒకవేళ ఏర్పడే పక్షంలో వీరుదాన్ని బ్రిటిషర్లకు దత్తంచేయగల అవకాశం లేకపోలేదని వీరు ప్రకటించారు.

ఆరునెలలుగా జీతాలులేని ఆయుర్వేద వైద్యులు

హైదరాబాదు జిల్లా పరిషత్తు సిబ్బంది ఆందోళన

హైదరాబాదు, సెప్టెంబరు 4

గత ఏప్రిల్ నెలనుంచి హైదరాబాదు జిలా పరిషత్తు యాజమాన్యాన గ్రామాలలో పనిచేస్తున్న ఆయుర్వేద వైద్యులకు వేతనాలు లేక యాతనపడుతున్నారు.

హైదరాబాదు జిల్లాలో సమితులు ఏర్పడిన ప్రాంతాలలో 8 ఆయుర్వేద వైద్యాలయాలు, సమితులు లేని ప్రాంతాలలో రెండు వైద్యాలయాలు ఉన్నాయి. వీటికి తగినన్ని కుర్చీలు బల్లలు లేవు. మందుల సరఫరా కూడా అస్వవ్యస్తంగానే ఉన్నది.

చిల్లరఖర్చులకోసం ప్రతివైద్యాలయానికి నెలకు రు 50 లు యిస్తూండటం కద్దు. కాని ఇప్పుడు అది గూడ లభించటంలేదు ఈ ఎదార్లయాలలోని డాక్టర్లకు నెలకు రు. 90 లు చొ॥ వేతనం యివ్వవలసి యుండగా నెలకు రు. 75 లు చొప్పునే యిస్తామని పరిషత్తు వారంటున్నారట.

జెనీవా, సెప్టెంబర్ 4.

అణ్వాయుధ ఎరీలు నిషిధం చర్చలు తిరిగి శనివారంనాడు (9 తేదీ) ప్రారంభం కావాలని ఆ సమావేశంలో పాశ్చాత్య రాజ్యాల సూచనలు చర్చకు రావాలని బ్రిటన్ అమెరికాలు నేడు సూచించాయి.

విశ్వశాంతి మహాయజ్ఞం

సికిందరాబాదు, సెప్టెంబర్ 4

అఖిలగిహ కూటమివలన ప్రపంచ శాంతికి భంగం కలుగుతున్నందున తద్దోష నివారణార్థం విశ్వశాంతి మహాయజ్ఞం శివుని గుడిలో జరుగుతోంది

ఈ మహాయజ్ఞం 127 రోజుల పాటు జరుగుతుంది ఆగస్టు 16వ ప్రారంభమైంది.

ప్రకటన

ఆంధ్రప్రదేశ్-సమాజాభివృద్ధి కార్యక్రమం- ముఖ్య సేవికల నియామకం దరఖాస్తులు కోరబడుతున్నాయి.

130 తాత్కాలిక ముఖ్య సేవికల ఉద్యోగాలకై యీ క్రింద వివరించిన వ్యవసాయం అయాప్రాంతాలకు చెందిన అభ్యర్థినుల నుంచి 1961 సెప్టెంబరు 30వ తేదీ వరకు వేరువేరుగా దరఖాస్తులు కోరబడుతున్నాయి.

ప్రాంత పేరు	వివిధ జాతుల అభ్యర్థినుల కొరకు కేటాయించిన ఖాళీల సంఖ్య			
	బహిరంగ పోటీ	వెనుకబడిన తరగతులు	నిమ్నజాతులు నిమ్నతెగలు	మొత్తం
శ్రీకాకుళం విశాఖపట్టణం తూర్పుగోదావరి పశ్చిమ గోదావరి కృష్ణా గుంటూరు జిల్లాలతో కూడిన కోస్తా ప్రాంతం	18	15	4+4	39+4
నెల్లూరు చిత్తూరు కడప కర్నూలు అనంతపురం జిలాలతో కూడిన కేంద్ర ప్రాంతం	15	18	6	34
హైదరాబాదు మెదక్ మహబూబ్‌నగరం నలొండ నిజామాబాదు ఖమ్మం వరంగల్ కరీంనగరం ఆదిలాబాద్ జిలాలతో కూడిన తెలంగాణాప్రాంతం	24	20	9	53

తెలంగాణా జిలాలలో కనీసం 15 సంవత్సరాలపాటు నివసించిన అభ్యర్థినులు మాత్రమే ఆంధ్రప్రదేశ్ తెలంగాణా జిల్లా బాకులలో ముఖ్య సేవికల ఉద్యోగాలకు దరఖాస్తులు పెటవలెను

విద్యారతులు - దరఖాస్తుదారు దిగువ అరతలు కలిగి వుండాలి

సాంఘిక సేవలో మూడు సంవత్సరాల అనుభవంగల (ఈ విషయం ధృవపరచ బడాలి) మెట్రిక్యులేటు దరఖాస్తులు పెటవచ్చును సాంఘిక సేవలో మూడు సంవత్సరాల అనుభవం (ధృవపరచబడాలి) పొందిన పరిగణింపబడిన విశ్వవిద్యాలయ పటభద్యురాండ్రయితే లేదా ఇంటర్మీడియేట్లు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది మెట్రిక్యులేట్లయితే గ్రామసేవికలు కూడా దరఖాస్తులు చేయవచ్చును వారు వేరుగా రిక్రూట్ చేయబడేవారుగా పరిగణించబడుతారు

మునిసిపల్ జిలా పరిషత్తు పాఠశాలలలో కానీ లేదా పరిగణింపబడిన ఎయిడెడ్ పాఠశాలలలో కానీ కనీసం 3 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న సెకండరీ గ్రేడు శిక్షణ పొందిన ఉపాధ్యాయినులు కూడా ఒకవేళ సాంఘిక సేవ పట్ల ఆసక్తి వున్నట్లయితే దరఖాస్తులు చేయవచ్చును

వయస్సు; అభ్యర్థిని వయస్సు 1961 జూలై 1 వ తేదీన 21 సంవత్సరాలు దాటి 35 సంవత్సరాలు దాటకుండా వుండాలి

జీతం - నెలకు రు 100 - 5 - 140 - 7 1/2- 200 మామూలు భత్యాలు అదనం

సరైన పద్ధతిలో దరఖాస్తులు ఇచ్చిన అభ్యర్థినులు ఎన్నికసంఘం ముందు ఇంటర్వ్యూకు హాజరగుటకు పిలువబడతారు ఇంటర్వ్యూ ఏ స్థలంలో లేదా ఏయే స్థలాలలో జరిగేది తరువాత ప్రకటించబడుతుంది అభ్యర్థినులు ఇంటర్వ్యూకు స్వంత ఖర్చుతోనే హాజరు కావిల్సి వుంటుంది

ఎన్నిక చేయబడిన అభ్యర్థినులు 10 1/2 నెలలపాటు ప్రత్యేక కోర్సులో శిక్షణ పొందవలసి వుంటుంది శిక్షణకాలంలో అభ్యర్థినులకు ఒక్కొక్కరికి నెలకు రు 100 లు చొప్పున నియోగం ఇవ్వబడుతుంది ఎన్నికఅయిన అభ్యర్థినులు శిక్షణ ముగిసిన తరువాత తొమ్మిదినెలల మూడు సంవత్సరాల పాటు ప్రభుత్వోద్యోగం చేయగలమని బాండు వ్రాయవలసి వుంటుంది

దరఖాస్తులు అభ్యర్థినుల స్వంత దస్తూరీలో దిగువ పేర్కొన్న అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలతో ఉండాలి :-

1. పూర్తి పేరు (విడి అక్షరాలలో)
2. తండ్రి పేరు
3. ప్రస్తుత చిరునామా
4. శాశ్వత చిరునామా
5. జన్మస్థానం, జన్మించిన తేదీ (నివాస స్థలాన్ని దృవపరుచు సర్టిఫికెటును తహశీలుదారువద్ద నుంచి పొంది జతపరచాలి)
6. అభ్యర్థిని, నిమ్నజాతి నిమ్నతెగ వెనుకబడిన తరగతులలో దేనికైనా చెందినదా ?
7. సాంఘిక సేవలో అభ్యర్థినికి గల అనుభవానికి సంబంధించిన పూర్తి వివరాలు
8. 15వ ఏట నుంచి ఎక్కడ, ఏ పాఠశాలలో కళాశాలలో ఏ సంవత్సరంలో చదివింది తెలుపుతూ విద్యారతులకు సంబంధించిన వివరాలను దిగువ పథంగా పొందుపరచవలెను :

పాఠశాల లేదా కళాశాల పేరు, పూర్తి చిరునామా	వర్గీకరణం పొందినతేదీ	విడిచిపెటిన తేది	ఉత్తీర్ణతనొందిన పరీక్షలు
1	2	3	4

9 గత అయిదు సంవత్సరాలలో అభ్యర్థిని ఏడాది కంటె ఎక్కువ కాలం నివసించిన ప్రదేశాల చిరునామాలు

తేదీనుంచి	తేదీవరకు	గ్రామం పోలీసు స్టేషను జిల్లా లేదా ఇంటినెంబరు లేను/వీధి రోడు వగైరా వివరాలతో నివాసస్థలం పూర్తి చిరునామా
1	2	3

10. లోగడ ఏదైనా ఉద్యోగం చేసినటయితే అందుకు సంబంధించిన వివరాలు -

ఉద్యోగ హోదా లేక పని వివరణ	తేదీనుంచి	తేదీ వరకు	కార్యాలయం పూర్తి లేక సంస్థ పూర్తి చిరునామా
1	2	3	4

పిజుక్రింద యా 5లను ఏదైనా ప్రభుత్వ ట్రెజరీలో గానీ లేదా సేట్ బ్యాంకులోకాని " XLVI మిసెలనియస్ ఎం- మిసెలనియస్" అనే పద్దుకు జమకట్టి చలాను తీసుకొని దానిని దరఖాస్తుతో జతపరచవలెను నిమ్నజాతి నిమ్నతెగ, వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థినులు ఎటి ఫీజు చెలించనవసరం లేదు నిమ్నజాతి నిమ్నతెగ వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థినులు తాము నిమ్నజాతి లేక నిమ్నతెగ లేక వెనుకబడిన తరగతికి చెందినటు తహశీలుదారు లేదా ఇండిపెండెంటు ఛార్జిలోనున్న డివ్యూటి తహశీలుదారు హోదాకు తక్కువ కాని రెవిన్యూ అధికారి పద నుంచి సరిఫికెటు పొంది దానిని దరఖాస్తుతో జోడించవలెను (సర్టిఫికెటును రీ చేయుఅధికారి పూర్తి హోదా పేర్క

ఆకాశవాణి

బుధవారం
6-9-61

హైదరాబాదు-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6.30* సుప్రభాత్ 6.35 భక్తిరంజని 6.55 కార్యక్రమ వివరణ 7.00 తెలుగులో వార్తలు 7.15 శ్రీ శేషగిరిరావు: వయొలిన్ 7.45 సంగీతశిక్షణ 8.00 అంగ్లము న వార్తలు 8.15 హిందీలో వార్తలు 8.30 హిందూస్థానీ సంగీత శిక్షణ రాగ్ దుర 8.45 ప్రసారసమాప్తి

మ: 11.40 ఉన్నతపాఠశాలలకు 12.10 ఉన్నతపాఠశాలలకు (ఉర్దూ) 12.30 కార్మికులకు 1.00 మహిళా సమాజం 1.30 నియాస్ అహ్మద్ ఖాన్: ఖయాల్ 1.15 వాద్య సంగీతం. 1.50 తెలుగులో వార్తలు 2.00 హైదరాబాదీబి వలె 2.10 ఉర్దూలో వార్తలు 2.20 హైదరాబాదీబి వలె 2.30వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా: 6.00 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 కదంబ కార్యక్రమం (ఉర్దూ) 7.00 తెలుగులోవార్తలు 7.15 వి సంగము (హిందీ) 7.30 శ్రోతలు కోరిన పాటలు 8.00 యాత్రికులు బాటిక 8.30 రాగరంజని ఆనంద భైరవి 9.00 ఆంగ్లమున వార్తలు 9.15 ఉర్దూలో వార్తలు 9.50 మగమ్ సంగీత్ 10.00 నియాస్ అహమద్‌ఖాన్ ఖయాల్ 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ: 6.30 హైదరాబాద్ ఎ వలె 8.45 ప్రసార సమాప్తి

42.02 మీ (7140 కిలోసై)

మ: 11.40 హైదరాబాద్ ఎ వలె 12.10 పీకే హుస్సేన్ సాహేబ్, క్లారినెట్ 12.30 హైదరాబాద్ ఎ వలె 2.00 డి శేషగిరిరావు వయొలిన్ 2.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6.00 హైదరాబాద్ ఎ వలె 6.15 గ్రామస్థుల కార్యక్రమము 7.00 తెలుగు లో వార్తలు 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7.40 హైదరాబాద్ ఎ వలె 9.15 సంగీత పాటక గీతాలు కైవల్య పోపాము 9.30 హైదరాబాద్ ఎ వలె 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6.30 శుభోదయం 6.35 భక్తిరంజని 6.55 ప్రసార విశేషాలు 7.00 తెలుగులో వార్తలు 7.15 హైదరాబాదు వలె 7.45 సంగీత శిక్షణ 8.00 ఆంగ్లమునవార్తలు 8.15 హిందీలో వార్తలు 8.30 ప్రసార సమాప్తి.

మ: 11.30 లలిత సంగీతం 11.40 ఉన్నత పాఠశాలలకు 12.10 వయొలిన్, నిలయ విద్యాంసుడు 12.30 కార్మికులకార్యక్రమము 1.00 మహిళా సమాజం 1.30 రేడియో సంగీతగోష్ఠి 1.50 తెలుగులో వార్తలు 2.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6.00 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 గ్రామస్థుల కార్యక్రమము 7.00 తెలుగులో వార్తలు 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 వార్తా చిత్రాల సమీక్ష 7.45 లలిత సంగీతం. జి. పరోజిని 8-00 నాటిక (మద్రాసు నుండి రిలే) 8.30 ఆకాశవాణి వాద్య బృందం, 8.45 పన్నిహిత సంగీత సంప్రదాయాలు 9-00 ఆంగ్లమున వార్తలు 9.15 లలిత సంగీతం; జి పరోజిని 9.50 అకిళ్ళ ప్రభాకర మూర్తి 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

8వ సంయుక్త వారం
ఏ. వి. ఎమ్. వారి
* ఛాయ *
ప్రభాత్ ప్యారడైజ్
రోజు 3 ఆటలు రోజు 2 ఆటలు
2.45, 6.15, 9.30 6.15, 9.30

స్వతంత్ర శిఖ్ఖిస్థాన్ కోరటం లేదు

తటస్థ లెవరైనా మధ్యవర్తిగా వచ్చుటం సమంజసమని తారాసింగ్ వెల్లడి

అమృతసర్, సెప్టెంబర్ 4

పంజాబీసుబా వివాదాన్ని పరిష్కరించేందుకు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ మధ్యవర్తిత్వం వహించమని కోరవలసింది గా తాము చేసిన సూచనకు భారత ప్రభుత్వం ఇంతవరకు ఏ జవాబు ఇవ్వలేదని మాస్టర్ తారాసింగ్ నిన్న పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

ఈ వివాద పరిష్కారానికి ఉన్న అధికార సంఘం నియామకం వేసి తద్వారా శిక్కుల పట్ల గల విచక్షణ పరిశీలించాలన్న ప్రధాని శ్రీ నెహ్రూ సూచనకు, తమ సూచనకు విస్పష్టమైన భేదం వున్నదన్నారు తారాసింగ్. ప్రధానిసూచన అసలు సమస్యను పెడదారి పట్టించేదిగా వున్నదన్నారు శిక్కులపట్ల న్యాయా న్యాయాలతో ప్రమేయంలేదని భాషా రాష్ట్ర సిద్ధాంతం పంజాబుకు అన్వయించటం తగునా తగదా అనేదే ముఖ్య సమస్య అని వీరు విలేకరులతో అన్నారు మధ్యవర్తిత్వం విషయం శ్రీజయప్రకాశ్‌తో తాము ప్రస్తావించలేదని గూడా వీరు తెలియజేశారు.

ఐక్య రాజ్య సమితిలో పంజాబీ సుబా విషయం చర్చకు తేవాలని మీరు కోరారుగదా అన్న ఒక విలేకరి ప్రశ్నకు పెదగా నవ్వి ఆ విషయానికి తాముంత ప్రాధాన్యం యివ్వలేదని తారాసింగ్ వివరించారు.

సమితి లేక జయప్రకాశ్ ఎవరి మధ్య వర్తిత్వాన్ని అమోదించి మీరు నిరాహార దీక్ష మానివేయగలరు? అని ఒక విలేకరి అడగగా "మధ్యవర్తిత్వం" కాలు అన్నారు వీరు

హిందీ రక్షా సమితి అధ్యక్షులు శ్రీ రామేశ్వరానంద మిమ్ము కలుసుకోగోరుతున్నారని తారాసింగ్‌తో ఒకరు ప్రస్తావించగా, ఆతడు పంజాబీ సుబా సిద్ధాంతాన్ని అమోదించని పక్షంలో తమ కలయిక వ్యర్థం కాగలదన్నారు.

ప్రభుత్వం నియమించిన మధ్యవర్తిని తిరస్కరిస్తాను

ప్రభుత్వం నియమించిన మధ్యవర్తిని తాము అంగీకరింపజాలమనీ, తటస్థు లెవరు హామునున్నా తమ కభ్యంతరం లేదని అంటూ ప్రస్తుతం తాము మాట్లాడిన వ్యక్తికన్నా తగిన మధ్యవర్తి మరెవరూ తమకు తోచటం లేదని శ్రీ సింగ్ అన్నారు.

పంత్‌పతిసింగ్. ప్రధానిల మధ్య జరిగిన చర్చల సందర్భంగా మధ్యవర్తి పేరెద్దైనా సూచన జరిగిందా అన్న ప్రశ్నకులేదు. అని శ్రీ సింగ్ జవాబిచ్చారు.

శిఖుల ప్రతిష్ఠకు సంబంధించిన సమస్యగాబట్టి తాము పోరాడుతున్నామంటూ, పంజాబీసుబా విషయంలో తమకు విజయం దక్కనట్లైతే తాము రాజకీయ సన్యాసం స్వీకరించటం ఖాయమని పునరుద్ఘాటించారు

స్వతంత్ర శిఖ్ఖిస్థాన్ అనవిలషణీయం

స్వతంత్ర శిఖ్ఖిస్థాన్‌కు తాము ప్రతికూలురమనీ, తాము స్వచ్ఛమైన కాంగ్రెసు వాదులనీ, 1946 లో సర్వ్రా సంఘానికి అందజేసిన ఒక్క నివేదికలో తప్ప మరెప్పుడూ తాము అ కోరిక కోరలేదని తారాసింగ్ వివరించారు.

తాము చేసిన సూచనలు సముచితమయినవనీ భారత ప్రభుత్వం పంజాబీసుబాను యిచ్చివేయటమొక్కటే మిగిలి ఉన్నదనీ, తారాసింగ్ వివరించారు

ప్రధాని నెహ్రూ దేశంలో లేకపోవడం పంజాబీసుబా సమస్య పరిష్కారానికి అడుగుబాటుకదన్నారు

తూర్పు జర్మనీలో హత్యాకాండ

స్టాలిన్ పద్ధతులనే అనుసరిస్తున్నట్లు మేయరు విల్లీ ప్రసంగం

బెర్లిన్, సెప్టెంబరు 4

తూర్పు జర్మనీలోని ప్రజలపై హత్యాకాండ ప్రారంభమైందనీ వారిని నిర్బంధ కార్మిక శిబిరాలకు పంపే వ్యవస్థం జరుగుతోందని పశ్చిమ బెర్లిన్ మేయరు విల్లీ బ్రాంట్ నిన్న ఇక్కడ రేడియోలో ప్రసంగిస్తూ అన్నారు.

కాందీశీకుల వలస నిరోధంతో అనేక దారుణాలు ప్రారంభమైనాయనీ, ఈ ద్వీపాంతరాలు మరీ దారుణంగా రూపొందే అవకాశాలున్నాయనీ ఆయన పేర్కొన్నారు

ఇతర కమ్యూనిస్టు దేశాల జీవన ప్రమాణ స్థాయిని తూర్పు జర్మనీలో నెలకొల్పటానికి స్టాలిన్ నెరపిన హత్యాకాండ వేకమ్యూనిస్టు పునః ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు

గోదావరి నీటి మట్టం పెరుగుదల

(ఆంధ్రభూమి విలేఖరి)

రాజమండ్రి, సెప్టెంబరు 4

గోదావరి నదిక నెల రోజులలో మరల మూడవసారి వరదవచ్చింది. ఆగస్టు 31 తేదికి సెప్టెంబరు 1 తేది మధ్యాహ్నముకూ రెండు అడుగులు నీటి మట్టం పెరిగింది. నిన్న సాయంత్రం ధవళేశ్వరం ఆనకట్టపై 9.4 అడుగులుంటే శనివారం ఉదయం 8 గంటకు 10.8 అడుగులున్నది భద్రాచలంవద్ద నదీ ప్రవాహపు నీటిమట్టం తగుతున్నదనీ కూనవరంవద్ద (శబరి) నీటి మట్టం పెరుగుతున్నదనీ తెలుస్తున్నది. అందుచేత వరద మట్టం యింకా పెరిగే సూచనలున్నాయి

శ్రీలంక మంత్రికి సముద్ర ప్రమాదం

కొలంబో సెప్టెంబరు 4

శ్రీలంక మంత్రిమండలి అత్యాలిక అధినేత శ్రీ సి పి డి సిల్వాకు సముద్ర గండం తప్పింది. సముద్ర తీరంలోని రక్షణ పడవలు రక్షించాయి కొలంబో సమీపంలోని మౌంటు లావినియావద్ద యీ వ్రమాదం జరిగింది శ్రీ సిల్వాకు స్పృహలేని పరిస్థితిలో రక్షణ పడవలలో అయనను ఒడ్డుకు చేర్చారు వీరితో పాటు ప్రమాదానికి గురైన ఇరిగేషన్ ఇంజనీరు యస్ అరియదొరై మాత్రం అస్వస్థతలో మరణించారు

సముద్రంలో నిన్న సాయంకాలం ఈదుతుండగా యీ వ్రమాదం జరిగింది

అణ్వాస్త్ర పరీక్షల నిషేధం

వారాంతంలోగా అంగీకారంతెల్పాలని కృష్చేవ్‌కు బ్రిటన్, అమెరికాల విజ్ఞప్తి

వాషింగ్టన్, సెప్టెంబరు 4

ప్రపంచ మానవకోటిని రక్షించి కాపాడేందుకై వాతావరణమంతా విషపూరితం కాకుండా నివారించేందుకు అణ్వస్త్ర పరీక్షలను నిషేధించడానికి ఈ వారాంతంలోగా అంగీకరించ వలసినదిగా గత రాత్రి అకస్మాత్తుగా బ్రిటన్, అమెరికాలు రష్యాకొక విజ్ఞప్తి చేశాయి.

ఈ ఒప్పందంపై అదనంగా అదుపులేవో ఉండాలనితాముసూచించడం లేదని యీ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ అమెరికా అధ్యక్షుడు జాన్ కెన్నెడీ సంతకం చేసిన యీ ప్రకటనను వాషింగ్టన్‌లోని రష్యా రాయబారికి అందజేశారు

జనీవాలో అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై జరిగిన నిరాయుధీకరణ చర్చలలో దీర్ఘకాల ప్రతిష్టంభనకు కారణమైంది కంట్రోలు సమస్య.

ఈ విజ్ఞప్తికి తక్షణమే తన సమాధానాన్ని పంపవలసినదిగా బ్రిటిష్, అమెరికన్ రాయకులు కృష్చేవ్‌ను కోరారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై ఒప్పందం కుదరకుండా కృష్చేవ్ ఆటంకం కల్పించినందుకు ఈ నాయకులు తమ విచారాన్ని వెలిబుచ్చారు

సెప్టెంబరు 9 లోగా ఈ ఒప్పందం కుదరాలన్నారు. జనీవాలో మూడు రాజ్యాల సమావేశం ఇవాళ జరగవలసి ఉన్నది.

బ్రిటిష్ విదేశాంగశాఖ వ్యాఖ్య

లండన్ సెప్టెంబరు 4

"రష్యాకనుక పశ్చిమ రాజ్యాల కొత్త ప్రతిపాదనను అంగీకరించకపోతే, మేము మళ్ళీ ఒకసారి అలోచించుకోవలసి ఉంటుంది. మేము పరిస్థితిని మెరుగుపరచదలచాము అంతేకాని పరిస్థితిని దిగజారి పోనివ్వము జారిపోతున్న పరిస్థితిని అరికట్టడమే సెప్టెంబరు 9 అఖరు తేదీన నిర్ణయించడంలో ఉద్దేశ్యం అని ఒక బ్రిటిష్ విదేశాంగశాఖ వివరణకర్త ఇక్కడ అన్నారు.

శ్రీ నెహ్రూ డబ్బు మనిషా?

బోన్, సెప్టెంబరు 4

"నెహ్రూకు జర్మనీ దనం కావాలి. కాని జర్మనీ ఐక్యత మాత్రం వద్దు".

అనే ఒక కరపత్రం స్థానిక భారత రాయబార కార్యాలయ భవనం గోడకు నిన్న రాత్రి అంటించబడింది.

పోలీసుల కాపుదలలేని రాయబార కార్యాలయం బయటి గోడకు ఈ కరపత్రం అంటించటం జరిగింది. అది యింకా అలాగే వున్నది దాని ముఖం చూచినవారే లేరు.

బెల్గ్రేడ్ సమావేశంలో రెండు జర్మనీలను సమర్థిస్తూ భారత ప్రధాని చేసిన ప్రసంగ ఫలితం ఇదని పలువురు ఊహిస్తున్నారు.

శ్రీ జి. కోటేశ్వరరావు అమెరికా ప్రయాణం

రసాయనిక శాస్త్రం అభ్యసించేందుకు

ఏలూరు సెప్టెంబరు 4

ప్రముఖ స్థానిక కాంగ్రెసు అభిమాని గంగరాజుగారి కుమారుడు శ్రీ జి. వి. కోటేశ్వరరావుగారు అమెరికాలోని విస్కాన్సిన్ విశ్వవిద్యాలయంలో స్కాలర్ షిప్పుమీద రసాయనిక శాస్త్రంలో ఉన్నత విద్యకోసం ఆగస్టు 31 న బయలుదేరి వెళ్లారు. శ్రీ గంగరాజుగారు కాంగ్రెస్ వాది బాలాకాలం జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా పని చేశారు. (స్వ. వి.)

అగ్ర రాజ్యాలకు తటస్థ దేశాల విజ్ఞప్తి

ముసాయిదా తయారీకి ఉపసంఘం

బెల్గ్రేడ్, సెప్టెంబరు 4

ప్రపంచ ఉద్రిక్తతను తగ్గించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని తటస్థ రాజ్యాల శిఖరాగ్ర సమావేశం అగ్ర రాజ్యాలకొక విజ్ఞప్తిని చేయనున్నట్లు తెలుస్తున్నది.

నెహ్రూ ప్రసంగంలో చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని యీ విజ్ఞప్తి ముసాయిదాను తయారు చేయడానికి ఒక ప్రత్యేక ఉప సంఘాన్ని నియమించారు.

ఈ సమావేశంలో పాల్గొంటున్న దేశాల సమస్యలు ఎలాంటివైనా, ప్రస్తుత ప్రపంచ పరిస్థితి దిగజారిపోతున్నదన్న విషయాన్ని గుర్తించాలని నెహ్రూ పి. టి. ఐ. విలేకరితో అన్నారు.

రష్యా అణ్వస్త్ర పాటవ పరీక్షలను ప్రారంభించడానికి నిర్ణయించుకొన్న ఆదేశంపట్ల తన వైఖరి మారలేదన్నారు.

అంతకు పూర్వం పశ్చిమ బెర్లిన్ మేయరు వద్ద నుంచి వచ్చిన ప్రత్యేక రాయబారితో శ్రీ నెహ్రూ సంప్రతించారు.

కాంగో ప్రధాని ఉపప్రధానుల రాక

బెల్గ్రేడ్, సెప్టెంబరు 4

కాంగో కేంద్రప్రభుత్వ ప్రధాని శ్రీ సిరిల్లి అడౌలా, లుమంబా అనుకూల ఉపప్రధాని శ్రీ అంటోయిన్ గిజెంగా నేడిక్కడికి విమానంలో తటస్థరాజ్యాల శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు వచ్చారు.

కొలంబియా వద్ద ఓడప్రమాదం

600 మంది ప్రయాణీకుల దుర్మరణం

న్యూయార్క్, సెప్టెంబరు 4

దాదాపు 800 లకు మించని ప్రయాణీకులను చేరవేస్తున్న "వెస్పిడార్" అనేఓడ బుయినవెంటురా కొలంబియా వద్ద మునిగిన కారణంగా సముద్రంలో మునిగిపోయారనుకున్న 750 మందిలో 600 మంది శవాలు బైటపడినాయి.

మొన్న జరిగిన ఈ ప్రమాదానికి కారణం ఇంకా తెలియరాలేదు పార్క్ చేసి ఓడను ఎదుర్కొన్న కారణంగా ప్రమాదం జరిగి వుండవచ్చునని ఊహాగానం జరుగుతోంది

ఎన్నికల సమితి సమావేశం

హైదరాబాద్ సెప్టెంబరు 4

వచ్చే సాధారణ యెన్నికల్లో కాంగ్రెస్ తరపున ఎన్నికల్లో నిలబడే వ్యక్తు లెటివారుగా ఉండాలో నిర్ణయిస్తూ తమ సలహాలు యివ్వేందుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సమితి యిక్కడ సెప్టెంబరు 12 తేదిన కలుసుకుంటుంది వీలైనంత వరకు ఏకగ్రీవంగా ఎన్నికైన వారి జాబితాను పంపించాలని ప్రయత్నాలు జరుగుతున్నవి. ప్రదేశ్ ఎన్నికల సమితిలో వివిధ వర్గాల వారితో సంప్రదింపులు జరుగుతున్నవి.

ప్రతి గ్రామానికి ఒక పాఠశాల భవనం

శ్రీ కాకాని వెంకటరత్నం ఉద్బోధ

హనుమాన్ జంక్షన్, సెప్టెంబరు 4

ప్రతి పల్లెలోను, ప్రతి గ్రామంలోను కూడా ఒక ప్రాథమిక పాఠశాల భవనం ఉండటం అత్యావశ్యకమని శాసనసభ్యులు శ్రీ కాకాని వెంకటరత్నం వీరవల్లి సమితిలోని అముదాలవల్లి ప్రాథమిక పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ ఉద్బోధించారు.

ఈ భవనాల విషయంలో పంచాయతీ సమితులు ప్రత్యేకశ్రద్ధ చూపాలన్నారు.

పశుకు బ్లాకు డెవలప్‌మెంటు అధికారి శ్రీ యస్. అనంతయ్య అధ్యక్షత వహించారు

ఈ పాఠశాల భవన నిర్మాణానికి గ్రామస్థులు, గ్రామ పంచాయతీ వీరవల్లి సమితి కలిసి మొత్తం రు 17 వేలు ఖర్చు చేశారు.

సమితి అధ్యక్షుని వందన సమర్పణతో సభ ముగిసింది.

అంగారక గ్రహంలో అతిసరళ స్వరూపంగల ప్రాణికోటి

సోవియట్ శాస్త్రజ్ఞుల అభిప్రాయం

లెనిన్‌గ్రాడ్, సెప్టెంబరు 4

"అతిసరళ స్వరూపంలో ఉండే ప్రాణికోటి మాత్రమే అంగారక గ్రహంలో ఉండటానికి అవకాశం ఉన్నది.

క్లిష్టమైన స్వరూపంలో ఉండే జీవకోటి అక్కడ ఉండటానికి యెలాంటి అవకాశాలు కనబడవు అని అభిప్రాయ పడుతున్నారు లెనిన్ లోజిన్ లోజిన్స్కి అనే ప్రఖ్యాత సోవియట్ జీవశాస్త్రజ్ఞుడు.

అనేక పరిశోధనలు జరిపిన అనంతరం ఆయన యీ నిర్ణయానికి వచ్చారు.

ప్రాణుల్లోని జీవ కణాల కూటమానవు పొరలకూ అసాధారణమైన వాతావరణ పరిస్థితులకు తట్టుకొనగల శక్తి ఉన్నది. అందువల్ల అంగారక గ్రహంలో ప్రాణికోటి ఉండటానికి అవకాశాలు ఉన్నాయి.

కరువు భత్యాన్ని జీతంతో కలపాలి

ఆరికమంత్రి వద్దకు రాయబారం

హైదరాబాద్, సెప్టెంబరు 4

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు, యస్. జి. ఓ. సంఘ ప్రతినిధులు, ఇంజనీర్ల సంఘప్రతినిధులు యీ నెల మొదటి తేదిన అరికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకొని ఒక నివేదికను సమర్పించారు.

కరువు భత్యాన్ని జీతంతో కలిపేయాలనీ, పూర్వపు హైదరాబాద్ సిబ్బందికి, కొందరు ఆంధ్ర ఉద్యోగులకు రివైజు చేసిన జీతాల స్కేళ్లు కాని, కరువు భత్యంకాని వర్తించకపోవడంవల్ల వారికి అన్యాయం జరిగిందనీ యీ నివేదికలో తెలియచేశారు. ప్రస్తుతం వేతనాల స్కేళ్ళు కరువు భత్యం ఏరకంగా ఉన్నా, వేతనాల సంఘం సిఫారసు చేసిన రేట్ల ప్రకారం మొత్తం కరువు భత్యాన్ని జీతంలో కలిపేయాలనీ, అదనంగా మరో రు. 20ల కరువు భత్యాన్ని మంజూరు చేయాలనీ కోరారు.

కరువు భత్యాన్ని జీతంతో కలిపినందువల్ల రివైజు చేసిన స్కేలు జీతంకన్నా యీ మొత్తం ఎక్కువగా ఉంటే దానిని ప్రమోషన్ల విషయంలో వర్తింపచేయకుండా, వ్యక్తిగత జీతం క్రింద భావించాలన్నారు.

హెడ్ క్వార్టర్సులో పనిచేస్తున్న అప్పర్ డివిజను గుమాస్తాలు, సూపరింటెండెంట్లు విషయంలో వివిధ శాఖల అధికారులకు, గుమాస్తాలకు మధ్య వివక్షణను తొలగించి ఒకే రకపు వేతనాల స్కేళ్ళను వర్తింపచేయాలన్నారు.

ఈ రాయబారవర్గ ప్రతినిధులైన శ్రీ పి. రామయ్య, శ్రీ సురేంద్రనాథ్ మహమ్మద్ ఇబ్రహీం రెవిన్యూ మంత్రిని, వ్యవసాయ మంత్రిని కూడా కలుసుకొన్నారు.

Edited and published by K. R. Nandagopal, L.M.E.E. for Proprietors at the "Deccan Chronicle Press" 36, Sarojini Devi Road, Secunderabad and printed by K. R. Pattabiram, B.A.

రష్యా యుద్ధాన్ని కోరుటలేదు

బొంబాయి సభలో రాయబారి శ్రీ కె.పి.యస్. మీనన్ వివరణ

బొంబాయి, సెప్టెంబరు 4

సోవియట్ రష్యా యుద్ధాన్ని ఎంత మాత్రం వాంఛించటం లేదని తనకు దృఢమైన విశ్వాసం ఉన్నట్లు ఇటీవలి వరకు రష్యాలో భారత రాయబారిగా పనిచేసిన శ్రీ కె. పి. యస్. మీనన్ అన్నారు.

మాస్కో నుంచి లండన్ మీదుగ నేడు ఆయన బొంబాయికి తిరిగి వచ్చారు.

రష్యా తిరిగి అణ్వస్త్ర పాటవ పరీక్షలను తక్షణంలో ప్రారంభించటం చాలా విచారకరమైన విషయమని ఆయన విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

అయితే ప్రపంచంలోని రెండు కూటాలకు చెందిన రాజ్యాలు ఇటీవల ఒకరిని మించి ఒకరు తీసుకొన్న రక్షణ చర్యల ఫలితంగానే రష్యా యీ అణ్వస్త్ర పాటక పరీక్షలు ప్రారంభించటం జరిగిందన్నారు.

శ్రీ మీనన్ ఇంకా ఇలా అన్నారు. "మరోయుద్ధమే సంభవిస్తే, అనేక సంవత్సరాలనుంచీ చెమటోడ్చి తాము నిర్మించినదంతా ఒక్కసారి భస్మీపటలమైపోతుందని రష్యాలో కృష్చేవ్ మొదలుకొని సామాన్య వ్యక్తివరకు గుర్తించారు ఈ అణుయుగంలోఏర్పడిన అత్యంత విషమ పరిస్థితిని రష్యా ప్రధాని కృష్చేవ్ గుర్తించాడు. అయితే, ఇరుపక్షాల వారు సంప్రతింపులద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని గుర్తించడం ముదావహం."

రష్యాలో శ్రీ కె.పి.యస్ మీనన్ భారతరాయబారిగా 8 ఏండ్ల 8 నెలలు పని చేశారు. బెర్లిన్ సమస్య యుద్ధానికి దారి తీయదని తన అభిప్రాయమన్నారు శ్రీ మీనన్ బెర్లిన్ సమస్య కనుక పరిష్కారమయితే, మిగిలిన సమస్యలు కన్నిటికి పరిష్కార మార్గం తేలికగా లభిస్తుందన్నారు శ్రీ మీనన్.

రష్యా- చైనా సంబంధాలు

రష్యా- చైనా సంబంధాలను ప్రస్తావించి, అంతర్జాతీయ వ్యవహారాల పట్ల, రష్యా వైఖరి కన్నా చైనా వైఖరి సంకుచితంగా ఉన్నదన్నారు. రష్యా 20 ఏండ్ల నుంచి పొందిన మార్పులు నేడు చైనాలో జరుగుతున్నాయి. చైనాకు ఇలాంటి వైఖరి ఉండటానికి ఇదొక కారణమన్నారు శ్రీ మీనన్.

భారత- చైనాల సరిహద్దు వివాదంపై సోవియట్ వైఖరి ఏమిటని విలేకరులు ప్రశ్నించగా, యీ సమస్యపై రష్యా పూర్తిగా తటస్థంగా ఉన్నదన్నారు.

రష్యా- చైనాల మధ్య విభేదాలను గురించి ప్రశ్నించగా, కొన్ని సందర్భాలలో వారి మధ్య స్వల్ప అభిప్రాయ భేదాలున్నా వారి మధ్య బహిరంగంగా ఎలాంటి ఘర్షణ రాదన్నారు. వీరిమధ్య ఘర్షణ వస్తుందను కోవటం భ్రమ అన్నారు.

మన్రోవియా, సెప్టెంబరు 3

ప్రపంచ ఆరోగ్యసంస్థ మాజీ అధ్యక్షుడు డాక్టర్ టోపెఫ్ టోగ్బా (49) లిబీరియా ప్రభుత్వం ధనాన్ని స్వాహాచేశాడని నిన్న కోర్టు నిర్ణయించినది.

సెప్టెంబర్ 8వ తేదీన మ్యాట్నీతో విడుదల

సమిష్టి కుటుంబములో అందరికి ఆనందానికి దారి తీసిన ఆదర్శప్రాయుడైన అవివాహి కరుణారసమయగాథ.....
సారథీ స్టూడియో వారి
* కలసివుంటే కలదుసుఖం *
దర్శకత్వం: తాపి చాణక్య
ఎన్.టి.రామారావు, సావిత్రి, రంగారావు, రేలంగి, హరనాథ్, గిరిజ, హేమలత, సూర్యకాంతం
కమల్ & ప్యారడైజ్-
హైదరాబాద్ సికిందరాబాద్
శ్రీనివాస్-వరంగల్
ఆటల సమయాలు: 2.15, 6.00, 9.30
— నవయుగ రిలీజ్ —

జాతీయ గ్రంథాలయం, కలకత్తా
తెలుగు ప్రచురణల కొనుగోలు
1954 మే నెల లోపుగా ప్రచురించబడిన ప్రమాణయుతమైన తెలుగు పుస్తకాలు పత్రికలు అమ్మగలందులకు గాను వ్యక్తులనుంచి పుస్తక విక్రయదార్ల నుంచి ప్రచురణ కర్తల నుంచి అఫర్లను లైబ్రేరియన్, నేషనల్ లైబ్రరీ కలకత్తా 27 వారు కోరుతున్నారు అమ్మకానికి ఉన్న అటువంటి ప్రచురణల పట్టికను, గ్రంథ రచయిత పేరు, గ్రంథం పేరు ప్రచురించిన సంవత్సరం ధర మొదలైన వివరాలన్నిటితో పైన తెలిపిన చిరునామాకు సరిశీలార్థం పంపవలెను. ప్రయివేటుగా సేకరించిన వాటిని అమ్మదలచిన వారు పంపే అఫర్లు కూడా పరిశీలింపబడుతాయి.
DA-419(4)/61



లైఫ్‌బాయ్ సోప్‌తో స్నానంచేసి-తాజాగా ఆనందకరంగా మారుతారంటే! ఎంతో ఉల్లాసకరమైన హాయి కొలుపుతుంది! ప్రతి రోజూ మురికి అంటకుండా మీరు తప్పించుకో లేరు ... లైఫ్‌బాయ్ మొక్కనివ్వర్ధయిన మరగ మురికిలోనున్న క్రిమంతా తరిమివేయును. లైఫ్‌బాయ్‌తో స్నానంవల్ల కుటుంబంలో అందరూ ఆరోగ్యంగా వుంటారు!
ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో, అక్కడ ఆరోగ్యము వున్నది!
హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి